TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి సంపుటి: 10 సంచిక :132 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: శనివారం 26-07-2025 పేజీలు:4 వెల: 2.00

## యూకే-ఇండియా డీల్.. భారీగా మద్యం స్టాక్స్ పతనం..!


భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య వాణిజ్య ఒప్పందం లిక్కర్ రంగంలోని స్టాక్స్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపించింది. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల ప్రముఖ మద్యం కంపెనీల షేర్లు పడిపోయాయి. ఈ ఒప్పందంలో స్కాచ్, విస్కీ, జిన్‌పై దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించడం వల్ల మార్కెట్‌లో ధరల పోటీ పెరిగే అవకాశంతో పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఈ వాణిజ్య ఒప్పందం ప్రకారం.. ప్రస్తుతం 150% దిగుమతి సుంకం ఉన్న స్కాచ్, జిన్‌పై మొదటగా 75%కు తగ్గింపు చేయనున్నారు. ఆ తర్వాత దశలవారీగా 10 సంవత్సరాల్లో 40%కి తగ్గింపు చేయనున్నారు. దీనితో భారీగా దిగుమతి మద్యం ధరలు తగ్గనున్నాయి. ఇలా సుంకాలు తగ్గించడంతో అంతర్జాతీయ బ్రాండ్లు జానీ వాకెర్, చివాస్ రీగల్, బాలంటైన్ లాంటి వాటికి లాభదాయకంగా మారనుంది. ఈ నేపథ్యంలో ఒక్కో బాటిల్‌కు 100 నుంచి 300 రూపాయలు వరకూ తగ్గొచ్చని అంచనా వేస్తున్నారు. అయితే, ఇక్కడ మరొక కీలకమైన అంశం ఏమిటంటే.. మద్యం ధరలపై రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ ఉంటుంది. ఎక్సైజ్ డ్యూటీలు, ఎక్స్-డిస్టిలరీ ప్రైసింగ్ లాంటి అంశాలు రాష్ట్ర ఆదాయానికి

# ప్రతిపక్షం షాకింగ్ నిర్ణయం.. ధన్‌ఖర్‌కు వీడ్కోలు విందు ఏర్పాటు!




హైదరాబాద్,జగదీప ధన్‌ఖర్ అనూహ్యంగా ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకున్నారు. ఊహించని రీతిలో రాజీనామా చేశారు. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశం అయింది. ఇంత హఠాత్తుగా రాజీనామా చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని పొలిటికల్ సర్కిల్‌లో పెద్ద చర్చనే నడిచింది. అనారోగ్య కారణాలతో వైదొలగుతున్నట్లు ధన్‌ఖర్ ప్రకటించినప్పటికీ.. రాజీనామా వెనుక ఏదో మతలబు జరిగిందని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే ధన్‌ఖర్ (74) వీడ్కోలు ప్రసంగం చేయకుండానే ఉపరాష్ట్రపతి పదవి నుంచి వైదొలగారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖర్‌కు వీడ్కోలు విందు ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. వీడ్కోలు విందుకు రావాలంటూ ధన్‌ఖర్‌ను ఆహ్వానించినట్లు వర్గాలు పేర్కొన్నాయి. రాజ్యసభ వర్కింగ్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో వీడ్కోలు ప్రసంగం చేయాలని ధన్‌ఖర్‌ను కోరినట్లు సమాచారం. అయితే ప్రతిపక్షాల ప్రతిపాదనను ధన్‌ఖర్ అంగీకరించరని వర్గాలు పేర్కొన్నాయి. అలా చేస్తే రాజకీయంగా మరో వివాదాస్పదం అవుతుందని ఆయన భావించినట్లు తెలుస్తోంది. సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు ధన్‌ఖర్ బాగానే హాజరయ్యారు. అయితే జస్టిస్ యశ్వంత్ వర్మపై చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్షాలు ఇచ్చిన తీర్మానాన్ని ధన్‌ఖర్ ఆమోదించారు. వాస్తవానికి కేంద్రమే ఈ ప్రతిపాదన తీసుకురావాలని ఆలోచన చేస్తోంది. ఇంతలోనే ధన్‌ఖర్ తొందరపడి ప్రతిపక్షాలు ఇచ్చిన తీర్మానాన్ని ఆమోదించేశారు. ఇదే కేంద్ర పెద్దలకు కోపం తెప్పించింది. ఈ నేపథ్యంలో ఆయన్ను పదవి నుంచి తప్పించాలని ప్లాన్ చేసింది. కానీ ఇంతలోనే బీజేపీ నేతలు.. ఆయన చెవుల్లో ఊదేశారు. కేంద్రం చర్యలు తీసుకోకముందే.. ముందే రాజీనామా చేసేశారు. అనారోగ్య కారణాల చేత రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్రపతికి లేఖ పంపారు. అయితే ఈ రాజీనామా రాజకీయంగా చాలా దుమారమే రేపింది. ఇక ఉపరాష్ట్రపతి ఎంపిక కోసం ఈసీ కసరత్తు ప్రారంభించింది. ఈసారి పార్టీ విధేయుడికే ఆ పదవి కట్టబెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.

# తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజవర్గాల పెంపుపై సుప్రీంకోర్టు సంచలనం




హైదరాబాద్,తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంచాలంటూ దాఖలైన పలు పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేవేసింది. ఈ కేసుపై జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యను పెంచే ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కే. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. ఏపీ, తెలంగాణ లను మినహాయించి కొత్తగా రూపొందించిన జమ్ము కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం అసెంబ్లీ పార్లమెంటు నియోజకవర్గం మాత్రమే పునర్విభజన చేయడం అసమంజసమని పేర్కొన్న పిటీషనర్ల వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఆర్టికల్ 170(3) ప్రకారం రాష్ట్రాల అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనపై పరిమితులు ఉండే అవకాశముందని పేర్కొంది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం ఇచ్చిన ప్రతిపాదనలో మార్పులు చేయడం కేంద్రం నిబంధనల ప్రకారమేనని వివరించింది. జమ్మూ కశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ రాజ్యాంగ పరిధిలోనే జరిగిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ ప్రాంతంలో జరిగిన పునర్విభజనను తెలుగు రాష్ట్రాలతో పోల్చడం తగదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఏపీ, తెలంగాణలను పునర్విభజన నోటిఫికేషన్ నుండి మినహాయించడంలో కేంద్రానికి ప్రత్యేక ఉద్దేశ్యం లేదని, ఇందులో రాజ్యాంగ విరుద్ధత లేదని సుప్రీంకోర్టు తేల్చింది. కాగా, ఈ తీర్పుతో తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు ఆశపై నీళ్లు చల్లినట్లైంది.

# ఉపరాష్ట్రపతి.. బీజేపీ చీఫ్.. ఈ రెండు పదవుల్లో ఏది ఎంచుకుంటారు..



న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ప్రస్తుతం ఆ పదవి ఖాళీగా ఉన్నది. ఇక బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలని గత కొన్ని రోజులుగా పార్టీ అధిష్ఠానం మల్లగుల్లాలు పడుతున్నది. ఈ రెండు పదవుల కోసం కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కేంద్ర గృహనిర్మాణ, అర్బన్ అఫైర్స్ మంత్రి, హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ఓ ప్రశ్న ఎదురయింది. ఉపరాష్ట్రపతి, బీజేపీ అధ్యక్ష పదవి.. ఈ రెండిటిలో దేనిని ఎంచుకుంటారని ఓ జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన ఇంటర్వ్యూలో ప్రశ్నించారు. దీనికి ఆయన ఏం సమాధానం ఇచ్చారంటే.. 'నేను దేనిని ఎంచుకోను. నాకు ఏ బాధ్యతలు అప్పగించినా స్వీకరిస్తానని, దానికి అనుగుణంగానే పనిచేస్తానని' ఖట్టర్ వెల్లడించారు. మనకు అప్పగించే బాధ్యత ఏదైనా సమర్ధవంతంగా పనిచేయాలి. అది చిన్నదా? పెద్దదా? అని ఆలోచించకూడదు. ఉపరాష్ట్రపతి లేదా బీజేపీ చీఫ్ కాకపోయినా.. నేను చేయడానికి తగినంత పని ఉంది. నాకు మరొకటి దక్కుతుంది అని సమాధానం ఇచ్చారు. ఈ ఏడాది చివరి నాటికి ఆ రెండు పదవులకు కొత్త వారిని నియమించాల్సి ఉంటుందని తెలిపారు.

### కొత్త ఉప రాష్ట్రపతి పదవీ కాలం ఐదేండ్లు

పదవిలో ఉండగా ఉప రాష్ట్రపతి రాజీనామా చేసినా, మరణించినా, ఆయన్ని తొలగించినా సాధ్యమైనంత త్వరగా అంటే గరిష్ఠంగా 60 రోజుల్లో తదుపరి ఉప రాష్ట్రపతిని నియమించాలని రాజ్యాంగంలోని 68వ అధికరణంలోని క్లాజ్ 2 పేర్కొంటున్నది. ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టిన వ్యక్తి మిగిలిన కాలానికి కాకుండా పదవిని చేపట్టిన రోజు నుంచి మొత్తం ఐదేండ్లు ఆ పదవిలో కొనసాగుతారు. ఉప రాష్ట్రపతిని పార్లమెంట్ ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకొంటుంది. పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రస్తుతం ఉన్న 782 మంది సభ్యులు ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. కనీసం 392 మంది సభ్యుల మద్దతు కలిగిన అభ్యర్థి ఉప రాష్ట్రపతిగా ఎన్నికవుతారు. ఉభయ సభల్లో ఎన్డీఏకు ప్రస్తుతం 426 మంది ఎంపీల బలం ఉన్నది. ఇండియా కూటమికి 312 మంది సభ్యుల బలం ఉన్నది.

# మీ నాయకుడు ఏ సామాజిక వర్గమో ఏంటో తెలుసుకోండి..!



న్యూఢిల్లీ,బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ రాజకీయాల్లో వేడి రాజుకుంటున్న తరుణంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని బీసీలకు అన్యాయం చేస్తున్న పార్టీగా ఆయన విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీపై చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సవాల్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో రెండో అత్యధిక కాలం పాటు ప్రధానిగా పనిచేస్తున్న ఘనత సాధించారని పేర్కొంటూ, ఆయనకు తెలంగాణ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. అయితే మోదీని "కన్వర్టెడ్ బీసీ" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం అసహనాన్ని కలిగించిందన్నారు. మీ నాయకుడు ఏ సామాజిక వర్గానికి చెందినవారో మీరు ముందుగా చెప్పాలి అంటూ కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. ఇంకా మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానిస్తూ.. తెలంగాణలో బీసీ డిక్లరేషన్ పేరుతో 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ, ఇప్పుడు 32% మాత్రమే ప్రకటించారు. ఇది బీసీలకు చేసే మోసం. రాష్ట్రంలో %+ఎవీజ% ఎన్నికల్లో బీసీ పేరుతో రిజర్వేషన్లు పెంచి.. లబ్ధి బీసీయేతరులకు చేకూరేలా చేశారని ఆయన ఆరోపించారు. ఒకవైపు ముస్లింలకు 10% రిజర్వేషన్లు ఇస్తూ, బీసీలకు న్యాయం చేస్తున్నట్టు నటించడం దుర్మార్గం. 4% ముస్లిం రిజర్వేషన్లను కోర్టు రాజ్యాంగ విరుద్ధంగా పేర్కొన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు సుప్రీం కోర్టులో స్టే తెచ్చుకొని కొనసాగించాయి. ఇప్పుడు అదే రిజర్వేషన్‌ను 10% కు పెంచి బీసీలకు నష్టం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా బీజేపీ ప్రభుత్వం బీసీ కమిషన్‌ను చట్టబద్ధం చేసిందని తెలిపారు. ఎంపీల్లో ఎక్కువ మంది బీసీలు బీజేపీ నుంచే ఉన్నారని అన్నారు. 'మోదీ కులాన్ని మండల్ కమిషన్ ఆధారంగా బీసీల్లో చేర్చారు. విశ్వబ్రాహ్మణుల వంటి వందల కులాలు దశలవారీగా బీసీ జాబితాలో చేర్చబడ్డాయి. ఇప్పుడు మోదీని కన్వర్టెడ్ బీసీ అంటారా?' అంటూ కాంగ్రెస్ పై మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఏనాడు బీసీ నాయకుడిని ప్రధానిగా, ముఖ్యమంత్రిగా చేయలేదని మంది పడ్డారు. తెలంగాణలోనూ అదే పరిస్థితి అంటూ తెలుపుతూ.. బీసీ ముఖ్యమంత్రిని చేయలేకపోయి, బీసీలపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇకపోతే, మీ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఏ సామాజిక వర్గానికి చెందినవారో ఆయన ముందుగా చెప్పాలని కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం బీసీ నాయకులను విమర్శించడం తగదు. స్థానిక సంస్థల ఎన్నికలు పెరిగిన రిజర్వేషన్లతోనే జరగాలని బీజేపీ కోరుతుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉంటుంది. కానీ న్యాయస్థానాల తీర్పులను గౌరవించాల్సిన బాధ్యత అందరికీ ఉందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ నిరాశతో మాట్లాడుతున్నారు.. బీసీలపై కాంగ్రెస్ నాటకాలపై ప్రజలు గమనిస్తున్నారని.. త్వరలోనే కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలన్నీ ఓడిపోతాయని అన్నారు. వెయ్యిమంది రేవంత్‌లు, రాహుల్‌లు వచ్చినా కాంగ్రెస్ గెలవదు.. ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారని, కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోతోందని ఆయన వ్యాఖ్యానించారు. అరేయ్ కొంచం అయిన సిగ్గు ఉండాలి మీకు మే బీజేపీ కి.. రేవంత్ రెడ్డి అయిన కూడా బీసీలకి 42% రిజర్వేషన్ కోసం పని చేస్తుంటే మీరు రిజర్వేషన్ బిల్ ఓకే చేయకుండా మళ్లీ రివర్స్ లో మాట్లాడుతున్నారా మీరు.. బీజేపీ కి తెలంగాణ 8మంది ఎంపీలని గెలిపిస్తే మీరు తెలంగాణ కి ఒక్కసారి అయిన నిధులు తెచ్చారా నెక్ట్ ఎలక్షన్స్ బీజేపీ కి గుండు సున్నా ఇవ్వకపోతే మేము తెలంగాణ వాళ్ళమే కాదు గుర్తుపెట్టుకో..మీరు బీసిలకు ఏం పీకారో సెలవివ్వు ముందూ , అధికారం ఉంటే సరిపోదూ ,తెలంగాణా కూ ఏం ఓరగబెట్టివో చెప్పూ , కనీసం మెట్రో ఓకే చేయించలేవు కానీ , తూ

# ఓబులాపురం మైనింగ్ కేసులో... శ్రీలక్ష్మికి హైకోర్టు బిగ్ షాక్



న్యూఢిల్లీ,ఓబులాపురం మైనింగ్ కేసులో ఇవాళ హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. ఓబులాపురం మైనింగ్ కేసులో అధికారి శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టేసింది. గాలి జనార్ధన్ రెడ్డికి చెందినకి గనులు కేటాయించడంలో శ్రీలక్ష్మి కీలకపాత్ర పోషించారనే అభియోగం ఉంది. ఇప్పుడు పిటిషన్ కొట్టేయడంతో సీబీఐ ఆమె పాత్రపై విచారణ చేపట్టనుంది. శ్రీలక్ష్మి నిర్దోషి అంటూ గతంలో హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. హైకోర్టులోనే కేసులో శ్రీలక్ష్మి పాత్ర తేల్చాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో విచారణ జరిపి ఇరు వాదనలు విన్న హైకోర్టు.. ఆమె డిశ్చార్జ్ పిటిషన్‌ను కొట్టేసింది. గాలి జనార్ధన్ రెడ్డి ఓబులాపురం మైనింగ్ పేరుతో దోపిడీ చేసిన సమయంలో ప్రభుత్వంలో మైనింగ్ శాఖ ఉన్నతాధికారిగా శ్రీలక్ష్మి ఉన్నారు. లీజుల్లో అవకతవకలు దగ్గర నుంచి గాలి జనార్ధన్ రెడ్డి కంపెనీలకు అర్హత లేకపోయినా లీజులు కట్టబెట్టడం వరకూ చాలా తప్పులు ఆమె చేతులు మీదుగా జరిగాయని సీబీఐ కేసులు పెట్టింది. గాలి జనార్ధన్ రెడ్డి నుంచి ఆర్థిక ప్రయోజనాలు కూడా పొందినట్లుగా ఆరోపించారు. అయితే ఈ కేసుతో తనకు ఏం సంబంధం లేదని సీబీఐ కోర్టు డిశ్చార్జ్ పిటిషన్ వేశారు. కానీ సీబీఐ కోర్టు కొట్టి వేసింది. అదే పిటిషన్‌ను హైకోర్టులో వేశారు. 2022లో ఆమెను కేసు నుంచి డిశ్చార్జ్ చేస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. హైకోర్టు తాము చూపించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకోకుడా డిశ్చార్జ్ చేశారని సీబీఐ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కన పెట్టింది. మళ్లీ హైకోర్టులోనే విచారణ జరపాలంది. ఇప్పుడీ విచారణ ముగిసిన అనంతరం డిశ్చార్జ్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీంతో ఆమె పాత్రపై సీబీఐ విచారణ జరపనుంది.

# మోడీషాలకు కోపం వస్తే.. వీడ్కోలు కూడా ఉండదంతే



న్యూఢిల్లీ,కొన్ని విషయాలకు షుగర్ కోటింగ్ అక్కర్లేదు. ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుకుంటే బాగుంటుంది. ఉప రాష్ట్రపతి పదవికి అనూహ్య రీతిలో జగదీప్ ధన్ ఖడ్ రాజీనామా చేయటం.. అందుకు అనారోగ్యాన్ని కారణంగా చూపటం తెలిసిందే. ఉప రాష్ట్రపతి పదవిలో ఉన్న వారు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కోవటం లాంటివి ఉండవు. ఆ మాటకు వస్తే.. అనారోగ్యంలో ఉన్నా ఆ పదవీకాలాన్ని ఇట్టే లాగించేయొచ్చు. నిజానికి పదవిలో ఉన్నప్పుడు అనారోగ్యం బారిన పడేటోళ్లు చాలా తక్కువ. పదవి.. పవర్ చేతి నుంచి చేజారిన తర్వాత సదరు వ్యక్తుల్లో వచ్చే మార్పులు అనూహ్యంగా ఉండటం తెలిసిందే. ఇలా చూసినా..ధన్ ఖడ్‌కు ఇబ్బందులు ఉండాల్సిన అవసరం లేదు. మరి.. ధన్ ఖడ్ మాష్టారు ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా ఎందుకు చేసినట్లు? అన్న ప్రశ్న వద్ద సరైన సమాధానం లేనట్లుగా ఆగిపోవాల్సి వస్తుంది. అయితే.. ఆయన వ్యవహారశైలి మీద బీజేపీకి అన్నీ తామైనట్లుగా వ్యవహరిస్తున్న మోడీషాలకు ఉన్న ఆగ్రహంతోనే ఇదంతా జరిగిందన్న ప్రచారం కొద్దిరోజులుగా సాగుతోంది. నేరుగా మోడీషా అనకుండా బీజేపీ అధినాయకత్వమన్న ప్రచారం సాగుతోంది. బీజేపీలో అధినాయకత్వం అంటే ఎవరు? మోడీ.. అమిత్ షాలేగా? వీరు కాకుండా బీజేపీని కంట్రోల్ చేసే సీన్ ఎవరికి ఉంది? అందుకే.. బీజేపీ అధినాయకత్వం అనే బదులు.. మోడీ.. అమిత్ షా అని మాట్లాడుకుంటే సరిపోతుంది. ఇంతకూ ధన్ ఖడ్ రాజీనామా వెనుక మోడీషాలు ఉన్నారని.. వారికి నచ్చని కారణంగానే ఇదంతా జరిగిందని ఎలా చెబుతారు? దానికి ఉన్న ఆధారాలేంటి? అన్న ప్రశ్నలోకి వెళితే.. తాజా పరిణామాల్ని సమాధానాలుగా చూపుతున్నారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన ధన్ ఖడ్ కు గౌరవప్రదమైన వీడ్కోలు ఇవ్వాలని విపక్ష నేత జైరాం రమేశ్ ప్రతిపాదించగా.. దానికి బీజేపీ నుంచి ఎలాంటి సమాధానం రాకపోవటంతో.. ఇప్పటివరకు జరిగిన ప్రచారానికి బలం చేకూరినట్లైంది. తమిళనాడు ఎంపీల వీడ్కోలు కార్యక్రమం వేళ ధన్ ఖడ్ పేరు కూడా చేర్చాలని కాంగ్రెస్ భావిస్తే.. బీజేపీ నుంచి ఎలాంటి రియాక్షన్ రాలేదు. దీంతో.. ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తర్వాత.. ఎలాంటి వీడ్కోలు లేకుండానే ఆయన ఇంటిముఖం పట్టాల్సి వచ్చింది. రాజకీయ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. ఏడాది కాలంగా ఉప రాష్ట్రపతికి.. మోడీషాలకు మధ్య దూరం పెరిగినట్లుగా చెబుతున్నారు. న్యాయవ్యవస్థ మీద ఆయన చేస్తున్న కామెంట్లపై మోడీషాలు ఆగ్రహంతో ఉన్నట్లు చెబుతున్నారు. జస్టిస్ వర్మ వ్యవహారంలోనూ ఆయన న్యాయవ్యవస్థ మీద పలు ప్రశ్నలు సంధించారు. ఈ నేపథ్యంలో జస్టిస్ వర్మ తొలగింపునకు లోక్ సభలో తాము పిటిషన్ పెడుతున్నామని.. ఈ క్రమంలో రాజ్యసభలో విపక్షాలు పెట్టే పిటిషన్ విషయంలో ముందుకు వెళ్లకుండా చూడాలని కోరారు. అయితే.. అధికార పక్షం నుంచి వచ్చిన వినతి విషయంలో ధన్ ఖడ్ వేరుగా వ్యవహరించటం.. కాంగ్రెస్ పక్ష విపక్షాలు తీసుకొచ్చిన అభిశంసన నోటీసు విషయంలో ధన్ ఖడ్ వ్యవహరించిన వైఖరి మోడీషాలకు తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. ఇదంతా ఒక ఎత్తు అయితే సభలో పహల్గావ్ దాడి ఎపిసోడ్ కు సంబంధించి విపక్ష నేత మల్లికార్జునఖర్గేకు మాట్లాడే అవకాశం ఇచ్చిన ధన్ ఖడ్.. బీజేపీ తరఫు మాట్లాడేందుకు అవకాశం కోరిన నడ్డాకు అవకాశం ఇవ్వలేదు. దీంతో.. ఆయన తీరుతో విసుగు చెందిన మోడీషాలు.. ఆయనపై రాజీనామా ఒత్తిడి తీసుకొచ్చినట్లుగా చెబుతన్నారు. వీటితో పాటు పలు అంశాల్లో ఆయన వైఖరి పట్ల ఆగ్రహం ఉన్న నేపథ్యంలో ఆయన్ను సాగనంపేందుకు రంగం సిద్ధం చేసినట్లుగా తెలుస్తోంది.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,బీసీ రిజర్వేషన్ల అంశం, సోనియా లేఖపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పట్నం వివేకానంద, బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్లో రేవంత్ వ్యాఖ్యలను ఘాటుగా తప్పుబట్టారు. ఈ సమావేశంలో భాగంగా.. ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీ రాసిన లేఖను తనకు ఆస్కార్ లాంటిదని రేవంత్ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. అందులో ఆమె కేవలం పవర్ పాయింట్ సమావేశానికి తాను హాజరు కాలేనన్న అంశాన్ని మాత్రమే ప్రస్తావించిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ గాంధీ కుటుంబానికి చిరునవ్వులు పండించే ప్రయత్నంలో ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు. సీఎం రేవంత్ అసత్యాలతో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసి కూడా ప్రజలను మభ్యపెడుతున్నారు. ఆయన నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే, లేకపోతే భాస్కర్ అవార్డు అయినా ఇవ్వొచ్చు అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. సీఎం రేవంత్ లాగా బ్యాగులు మోసి రాజకీయాల్లో పైకి రాలేదని, ప్రజాసేవతోనే మేము రాజకీయాల్లోకి వచ్చాం అని అన్నారు. ఇక బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అబద్ధాల ద్వారా అధికారంలోకి వచ్చారు. అటువంటి వారికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలు బీసీలను, సామాజిక గౌరవాన్ని అవమానించడమేనని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేపలు పట్టేవారిని మంత్రి చేశాను, బట్టలు ఉతికేవారిని ఎమ్మెల్యే చేశానన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ వ్యక్తిత్వంపై కాంగ్రెస్ నాయకులు దూషణలు చేస్తున్నారని మల్లేశ్ మండిపడ్డారు. కేటీఆర్ హీరోయిన్లకు ఫోన్ చేస్తుంటే, మీరు డోర్ దగ్గర కావలిచేస్తున్నారా..? అంటూ కౌంటర్ వేశారు. అలాగే పార్టీ మారిన నేతలపై కూడా మల్లేశ్ తీవ్రంగా స్పందిస్తూ.. అలాంటి పిచ్చికుక్కలను తొండలెక్కించి కొట్టాలి.. రేవంత్ కూడా భవిష్యత్తులో వారిపై వాత పెడతాడన్నారు.


## సంపాదకీయం

శనివారం 26-07-2025

# డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా?

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉ ండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమ్మెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాధించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. సిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా...సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాలు వేరని సిఎం రేవంత పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాలు ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉ ద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపు కనపడ లేదు. ఉద్యోగాల సృష్టిపైనా ఒక్క మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ గా ప్రతి బడ్జెట్లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఏపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదలుచుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

# పెట్టుబడులకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్



విజయవాడ,సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్తో పరిస్థితి మారిందని తెలిపారు. ఏడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. వికసిత్ భారత్తో 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని వ్యాఖ్యానించారు. ఏపీలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తామని ప్రకటించారు. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం హర్షణీయమని అన్నారు. ఇదే సందర్భంలో దుబాయ్ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దుబాయ్లో ఎడారి ప్రాంతాలు, బీచ్లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని, పట్టుదలకు అది నిదర్శనంగా నిలిచిందని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'దుబాయ్లో ఎడారి ప్రాంతాలు, బీచ్లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరం అన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం. నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టు-కొస్తున్నాయి. యూఏఈతో భారత్కు మంచి సంబంధాలు ఉన్నాయి.ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారత్కు అపార అవకాశాలు వచ్చాయి. ఉమ్మడి ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్లైన్లోనే అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మెరుగైన సాంకేతికతతో అద్భుతాలు సృష్టించే కాలమిది. ఆరోగ్యం, సంపద, సంతోషకర సమాజ స్థాపనే మా లక్ష్యం. ప్రభుత్వం, ప్రైవేటు- భాగస్వామ్యంతో రహదారుల వంటి అన్ని పనులు చేస్తున్నాం అని తెలిపారు. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం.. పబ్లిక్, ప్రైవేటు-, పీపుల్ పార్టనర్షిప్. లులు మాల్ అంతర్జాతీయంగా రిటైల్ కేంద్రాలు నిర్వహిస్తోంది. దావోస్లో నాలుగైదు సార్లు లులు మాల్ ప్రతినిధులను కలిసి ఏపీలో పెట్టబడులు పెట్టాలని కోరాం. విజయవాడ, విశాఖలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే. గ్రీన్ ఎనర్జీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని వివరించారు. ఆరోగ్య రంగంలోనూ బిల్గేట్స్ ఫౌండేషన్తో పనిచేస్తున్నాం. సుందరమైన హరిత నగరంగా అమరావతిని నిర్మిస్తాం. ఈ ఏడాది 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షిస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మార్చుకున్నాం. రాష్ట్రంలో మౌలిక వసతులకు ఎలాంటి కొరత లేదు. పోర్టులు, ఎయిర్పోర్టులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. నీటి వనరుల పరంగా, వ్యవసాయ రంగంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. నేను జనవరిలో అబ్దులా బిన్ను కలిశాను.. అప్పుడు ముందు ఏపీకి రావాలని కోరాను. ఏపీ గురించి మీకు అప్పుడే అర్థం అవుతుందని చెప్పాను. ఇచ్చిన మాట ప్రకారం ఆయన ముందు ఆంధ్రప్రదేశ్కే వచ్చారు. యూఏఈని ఓ దేశంగా చూస్తే ప్రతి దేశానికి కొంత అడ్వంటేజ్ ఉంటుంది. దుబాయ్ ప్రాంతంలో 50 డిగ్రీల టెంపరేచర్, ఎడారి ఉన్నా ఆ ప్రాంతాన్ని వారు స్వర్గంలా మార్చారు. అక్కడి అభివృద్ధిని చూశానని.. వారు ఇంటర్నెట్ సిటీకి రూపకల్పన చేస్తే.. నేను హైటెక్ సిటీ ఏర్పాటు- చేశా. 2021లో మనం కరోనా వల్ల భయపడ్డాం.. ఆ సమయంలో యూఏఈ ఇన్వెస్టోపియాను తీసుకువచ్చారు. డిఫరెంట్గా ఆలోచిస్తే మనం ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం. ఇండియాను ఎవ్వరూ వ్యాపార పరంగా విస్మరించలేరు. డెమోగ్రఫిక్, డివిడెంట్ కేవలం ఇండియాకు మాత్రమే ఉంది. చాలా దేశాలు వయస్సు సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయి. ఇండియాలో సరైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉన్నారు' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. '2024 నుంచి 2025లో వంద బిలియన్ యూఎస్ డాలర్ల వ్యాపారం యూఏఈకి ఇండియాకు మధ్య జరిగింది. గత పదేళ్లగా 11వ స్థానం నుంచి నాల్గో స్థానానికి ఇండియా చేరుకుంది. 2047కి ఇండియా ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుంది. ఆదిశగా మేము ప్రయత్నం చేస్తున్నాం. జనవరి 1వ తేదీ నాటికి మొదటి క్వాంటం కంప్యూటింగ్ ఏపీ నుంచి పనిచేస్తుంది. మీరు ఇండియాలో పెట్టు-బడులు పెడితే అన్ని అనుమతులు ఆన్లైన్ ద్వారా ఇస్తాం. మీరు ఏ ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేదు. మా హ్యాండ్ హోల్డింగ్ ఉంటుంది. దుబాయ్, యూఏఈ ప్రభుత్వాలు ఈ విషయంలో చాలా బాగా పనిచేశాయి. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా నినాదం.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ నినాదం. ఏపీకి యూనిక్ అడ్వాంటేజ్లు ఉన్నాయి. 1000 కిలోమీటర్లు తీరప్రాంతం ఉంది. ఉత్తర, దక్షిణ భారత దేశాలను రైల్వే ద్వారా కలిపేది విజయవాడ మాత్రమే. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు మన పోర్టుల ద్వారా కనెక్ట్ కావాలని అనుకుంటు-న్నాయి. ఏ ఇతర రాష్ట్రాలు పెట్టు-బడిదారులకు ఇంత బలాన్ని ఇవ్వలేదు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ, పోర్టులు ఉండటం అమ్మోనియా, గ్రీన్ ఎనర్జీలకు ఎంతో కీలకం అవుతాయి. మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీ నుంచి వస్తుంది. పాపికొండలు, అరకు వ్యాలీ, లంబసింగి లాంటి ప్రాంతాలు మదనపల్లి, అనేక దేవాలయాలు రాష్ట్రంలో ఉన్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి మక్కా వరకూ నేరుగా విమానం పంపుతాం. కమర్షియల్, హాస్పిటాలిటీ-, టూరిజంలలో అనేక ఉపయోగాలు ఉన్నాయి. త్వరలోనే విశాఖకు గూగుల్ వస్తుందని.. ప్రపంచంలోనే అతిపెద్ద డేటాసెంటర్ పెడుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సదస్సుకు పలు దేశాల ప్రతినిధులు హాజరై పెట్టుబడి అవకాశాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్ - యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. పెట్టుబడులకు ముఖద్వారంగా ఏపీ అనే అంశంపై సీఎం మాట్లాడారు. ఈ సమావేశంలో ఇన్వెస్టోపియా సీఈఓ డాక్టర్ జీన్ ఫేర్స్, సీఐఐ వైస్ ప్రెసిడెంట్, భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ సుచిత్ర కె.ఎల్ల, పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల భయంలో బీఆర్ఎస్.. ఎందుకంటే?




హైదరాబాద్, స్థానిక ఎన్నికలకు బీఆర్ఎస్ నాయకత్వం క్యాడర్ ను సన్నద్ధం చేస్తుందా?గ్రామస్థాయి నుంచి క్యాడర్ చేజారుతుందనే భయంతో వారిని కాపాడుకోవడానకి ముందు జాగ్రత్త చర్యలు చేపడుతోందా? ఇదే ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్లో హాట్ టాపిక్ గా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ పెద్దలు క్యాడర్ దగ్గరకు వెళ్లలేదు. అడపాదడపా మాత్రమే పార్టీ కార్యక్రమాలు చేపడుతూ తాము ఉన్నామంటే ఉన్నామన్నట్లు వ్యవహరిస్తూ వచ్చారు. దాంతో సహజంగానే గులాబీశ్రేణులు డల్ అయిపోయాయి. ఆ క్రమంలో స్థానిక సంస్థల్లో మెజార్టీ స్థానాలు సాధించి పార్టీ కేడర్ లో ఆత్మస్థైర్యం నింపడానికి ప్లాన్ చేస్తోందంట బీఆర్ఎస్ నాయకత్వం. ఆ ప్లాన్లు ఏమేరకు వర్క్ అవుట్ అవుతాయో అనేది పార్టీ నేతల్లో చర్చనీయాంశంగా మారింది.

### తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు

తెలంగాణ రాష్ట్రంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగనుంది. ప్రభుత్వం సైతం ప్రాధాన్యత క్రమంలో లోకల్ బాడీస్ ఎలక్షన్లు నిర్వహించేందుకు రంగం సిద్దం చేస్తోంది. దాంతో ఎన్నికలకు పార్టీ కేడర్ ను సన్నద్ధం చేయాలని బీఆర్ఎస్ భావిస్తుందట. అందులో భాగంగానే నియోజకవర్గాల వారీగా ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని భావిస్తుంది. ఇప్పటికే కేటీఆర్ సిరిసిల్లలో, హరీష్ రావు గజ్వేల్ లో పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో పరిపాలన మూలనపడి అభివృద్ధి కుంటుపడటం, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలన వైఫల్యాలు, హామీల అమలులో జాప్యంను వివరిస్తున్నారు.

### ప్రభుత్వ వైఫ్యల్యాలపై కరపత్రాల పంపిణీకి సమాయత్తం

బీఆర్ఎస్ పాలనలో చేసిన పనులను వివరించాలని క్యాడర్కు సూచిస్తున్నారు. యువత, విద్యార్థి, అన్ని వర్గాల ప్రజలతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం ప్రతి ఇంటికి చేరేవేశాలా కరపత్రాలను పంపిణీ చేసేందుకు సమాయత్తం చేస్తున్నారంట. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో వరుసగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని పార్టీ అధిష్టానం జిల్లా నేతలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈసారి ప్రధానప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ గతానికి భిన్నంగా మెజార్టీ గ్రామపంచాయతీలపై దృష్టి సారించినట్లు పార్టీ నేతలు చెప్పుకొస్తున్నారు. అందుకే స్థానిక ఎన్నికలకు ముందు గ్రామస్థాయిలో నేతలు, కార్యకర్తలు పార్టీని వీడకుండా చర్యలు చేపడుతున్నారట. నియోజకవర్గస్థాయిలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించడం అందుకేనని పార్టీ వర్గాలు అంటున్నాయి. అయితే కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో గ్రామస్థాయిలో విపక్ష నేతలు తమ ప్రయోజనాలు, గతంలో ఇచ్చిన హామీలు నేరవేర్చడం కోసం అధికార పక్షం వైపు మొగ్గు చూపుతుండటం సహజంగా జరిగేదే. అలాంటి వారికి అడ్డుకట్ట వేయాలని భావించి సమావేశాలకు శ్రీకారం చుట్టారనేది పార్టీ ఇంటర్నల్గా జరుగుతున్న చర్చ.

### క్యాడర్ని యాక్టివ్ మోడ్లోకి తేవడానికి రెగ్యులర్గా పార్టీ కార్యక్రమాలు

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇప్పటివరకు గ్రామస్థాయిలో ఏ ఒక్క కార్యక్రమాన్ని బీఆర్ఎస్ చేపట్టలేదు. దీంతో గ్రామస్థాయిలోని క్యాడర్ పూర్తిగా ఢీలా పడిపోయింది. ఇప్పటికే అత్యధిక గ్రామాల్లో గులాబీ శ్రేణులు తమదారి తాము చూసుకుంటున్నాయి. ప్రస్తుతం ఎలాంటి కార్యక్రమాలు లేకపోవడంతో ఉన్న క్యాడర్ కూడా సైలెంట్ అయిపోయింది. ఆ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతుండటంతో ఉన్న వారిని కాపాడుకుంటూ, వారిని యాక్టివ్ మోడ్లోకి తేవడానికి రెగ్యులర్గా పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని గులాబీ పార్టీ పెద్దలు భావిస్తున్నారంట. ఇప్పుడు కూడా మేల్కొకపోతే పార్టీకి భారీగా నష్టం జరుగుతుందని భావనలో నాయకులు ఉన్నారట.

### ప్రజలు కేసీఆర్ పాలన కోసం ఎదురు చూస్తున్నారని ప్రకటనలు

స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకునేందుకు బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుందంటున్నారు. అందుకు తగ్గట్లుగానే కేడర్ను సన్నద్ధం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందంట బీఆర్ఎస్ నాయకత్వం. ప్రజలంతా కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికే పలుసందర్భాల్లో బీఆర్ఎస్ కీలక నేతలు పేర్కొంటున్నారు. ఇదే సందేశాన్ని గ్రామస్థాయిలో కేడర్ కు వివరించాలని భావిస్తున్నారట. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, పార్టీ మారినవారికి రాజకీయ భవిష్యత్ ఉండదని, వచ్చే మన ప్రభుత్వంలో పదవులు ఇస్తామని హామీలు ఇస్తూ నేతలు పార్టీ మారకుండా చర్యలు చేపడుతున్నారట. పార్టీకోసం పనిచేసేవారికి తగిన గుర్తింపు ఇస్తామనే భరోసా కల్పించడానికి ప్రయత్నిస్తున్నారంట.

### అధికారంలో ఉన్నప్పుడు గ్రామీణ క్యాడర్ను పట్టించుకోని నేతలు

రాష్ట్రంలో రెండుసార్లు అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ గ్రామస్థాయిలో కేడర్ ను పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. స్థానిక ఎమ్మెల్యే సైతం నేతలు కలిసేందుకు వెళ్తే గంటల తరబడి వెయిట్ చేయించుకునేవారనే విమర్శలు ఉ న్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో వర్గాలుగా నేతలను విడదీసి పాలించారని గతంలో నేతలు బహిరంగంగానే పేర్కొన్న సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో వారంతా కలిసి ముందుకు సాగుతారా..పార్టీ కోసం కష్టపడేవారికి టికెట్లు ఇస్తుందా..లేదా పైరవీలు చేసేవారికి పెద్దపీట వేస్తారా అన్న ఉత్కంఠ గులాబీ శ్రేణుల్లో నెలకొంది.

### అర్హులకు అందని డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితబంధు, బీసీలకు లక్షసాయం

గతంలో గ్రామాల్లో డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితబంధు, బీసీలకు లక్షసాయం పూర్తి స్థాయిలో ఇవ్వకపోవడంతో ఆయా వర్గాల ప్రజలు నారాజ్ గా ఉన్నారనే సంకేతాలు పార్టీ నేతలను ఆందోళనకు గురిచేస్తున్నాయంట. ఇప్పుడు వారి దగ్గరకు వెళ్తే ఎలా రిసీవ్ చేసుకుంటారనేది పార్టీ స్థానిక నాయకులను టెన్షన్ పెడుతోందంట. ఒకవైపు చేజారి పోతున్న క్యాడర్, పదేళ్ల పాలనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతల నేపథ్యంలో .. లోకల్ బాడీస్ ఎలక్షన్స్లో బీఆర్ఎస్ అధిష్టానం పెట్టుకున్న టార్గెట్ ఏ మేరకు రీచ్ అవుతుందో చూడాలి.

# యువత, విద్యార్థులకు సమగ్ర శిక్షణ

హైదరాబాద్,తెలంగాణలో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని మరింత పెంచేందుకు బిఆర్ఎస్,జాగృతి సంస్థలు వేర్వేరు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నారు ఈ నెల 26న రెండు కీలక కార్యక్రమాలు జరగనున్నాయి. ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి సంస్థ యువత, మహిళలను నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్లో లీడర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది. అదే రోజు, భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాచారంలోని ఓ కన్వెన్షన్లో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ రెండు కార్యక్రమాలు రాష్ట్రంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడనున్నాయి. తెలంగాణ జాగృతి సంస్థ, ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో యువత, మహిళలను బలమైన నాయకులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్లో జరిగే ఈ కార్యక్రమం ద్వారా నాయకత్వ లక్షణాలను, సామాజిక సమస్యలపై అవగాహన, నిర్ణయాధికార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ సమాజంలో మార్పు తీసుకురావాలంటే, యువత, మహిళలు నాయకత్వ బాధ్యతలు తీసుకోవాలని కవిత పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొనే వారికి నాయకత్వం, కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం తో పాటు, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, రాజకీయాలపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తినిచ్చే వేదికగా ఉంటుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు. అదే రోజు నాచారంలోని కన్వెన్షన్లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు ప్రధాన వక్తలుగా పాల్గొననున్నారు. యువ విద్యార్థులను రాజకీయంగా చైతన్యవంతం చేయడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం, రాష్ట్ర అభివృద్ధిలో వారి పాత్రను బలోపేతం చేయడమే ఈ సమావేశం లక్ష్యం. విద్య, ఉపాధి, సామాజిక న్యాయంపై చర్చలు జరపడంతో పాటు-, విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తారు.

# భారత టెక్కీలను దూరం పెట్టండి

వాషింగ్టన్,గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్సెట్ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారవైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷-లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్షయంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంగా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.

# ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన

విజయవాడ,సమగ్ర శిక్ష ద్వారా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధనను అందించడంతో పాటు- సృజనాత్మక శక్తిని వెలికితీసేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. స్వరాంధ్ర - 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీగా లక్ష్యాలను సాధించేందుకు కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్ను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా జిల్లాలో ఎ.కొండూరు, రెడ్డిగూడెం, గంపలగూడెంలలో నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో మైనార్టీ విద్యార్థులతో పాటు బీసీ, ఎస్టీ, ఎస్సీలతో పాటు- విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో మెరుగైన విద్యను అందించి ప్రైవేట్ పాఠశాలలకు ధీటు-గా ఫలితాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా ద్వారా మూడు దశలలో 29 పాఠశాలలను ఎంపిక చేసుకుని ఐకాన్ స్కూల్స్గా మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇందుకు ప్రభుత్వం 6 కోట్ల 72 లక్షల రూపాయలను మంజూరు చేసి రూ.4 కోట్ల 72 లక్షలు నిధులను విడుదల చేయడం జరిగిందని ఇప్పటికే 2 కోట్ల 32 లక్షల రూపాయల పనులను పూర్తిచేయడం జరిగిందన్నారు. ఆయా స్కూల్స్లో బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, కంప్యూటర్ ల్యాబ్లను ఏర్పాటు- చేసి విద్యార్థులు మెరుగైన పరిశోధనలు చేసేలా, వినూత్న ఆలోచనలను కార్యరూపమిచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిల్డ్రన్స్ విత్ స్పెషల్ నీడ్ పథకం ద్వారా ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ టై సైకిళ్లు, బ్రెయిలీ కిట్లు-, ఎల్బో క్రచ్లు, టీఎల్ఎం కిట్లు, వీల్ ఛెయిర్లు, వాకింగ్ స్టిక్లు వంటి ఉపకరణాలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాల కార్మికులు, బడిమానిన పిల్లలను గుర్తించి ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించడంద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని.. జిల్లాలో 94 వేల 480 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు జతల స్కూల్ యూనిఫామ్, బెల్ట్, బ్యాగు, బూట్లు-, నోట్ బుక్స్, -టెక్స్ట్ బుక్స్, వర్క్ బుక్స్, డిక్షనరీలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు

# ప్రజాప్రతినిధుల కోర్టుకు సీతక్క హాజరు

హైదరాబాద్, మంత్రి సీతక్క నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. కొవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలంటూ 2021లో ఇందిరా పార్క్ వద్ద సీతక్క దీక్ష చేపట్టారు. దీంతో అప్పటి ప్రభుత్వం సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌పైనా కేసు నమోదు చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా ఆమె ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. తదుపరి విచారణను న్యాయస్థానం ఆగస్టు 13కి వాయిదా వేసింది. గత విచారణలో హాజరుకాలేక పోవడంతో మంత్రి సీతక్క గురువారం కోర్టుకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రెండు షూరిటీలు ఒక్కొక్కటి రూ.10,000 చొప్పున సమర్పించారు. దీంతో కోర్టు ఎన్‌బిడబ్ల్యూను రీకాల్ చేసింది. 2021లో కరోనా మహమ్మారి తీవ్ర స్థాయిలో విస్తరించిన సమయంలో పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీలో కరోనా చికిత్సను కలపాలని డిమాండ్ చేస్తూ సీతక్క నాయకత్వంలో నిరసన కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. అయితే, ఈ నిరసనపై ప్రభుత్వం కరోనా వ్యాప్తికి కారణమయ్యారనే ఆరోపణలతో కేసు నమోదు చేసింది. కోర్టులో హాజరైన అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. కరోనా పీక్స్ టైమ్‌లో పేదల్ని కాపాడాలని, ఆరోగ్యశ్రీలో చికిత్స కలపాలని డిమాండ్ చేశాం. కానీ, అదే కారణంగా మాపై తిరిగి కేసులు పెట్టారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో లక్షల్లో బిల్లులు వసూలు చేసినా, బడుగు ప్రజలు ప్రాణాలతో పోరాడినా ప్రభుత్వం స్పందించలేదు. ఇక మేము మాట్లాడితే మాత్రం ఆరోపణలు, కేసులు. ఇది బాధాకరం అని అన్నారు. న్యాయవ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. కోర్టు తీర్పులను గౌరవిస్తాం అంటూ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు ఆగస్ట్ 13కు వాయిదా వేసింది.

# బీజేపీ నిర్ణయం మారిందా?

హైదరాబాద్,గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాపై పార్టీ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలిసింది. ఇందుకు కారణం రాజాసింగ్ కూడా వెనక్కుతగ్గడమే కారణమని సమాచారం. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. దీంతో పార్టీ కేంద్ర నాయకత్వం ఈ నెల 11వ తేదీన రాజీనామాను ఆమోదిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే తర్వాత రాజాసింగ్ మాత్రం తాను ఏ పార్టీలో చేరనని, తాను మోదీ, అమిత్ షాలకు వీర విధేయుడినని ప్రకటించుకున్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమన్నా తాను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని రాజాసింగ్ తెలిపారు. అదే సమయంలో గోషామహల్ బీజేపీకి అడ్డా అని, ఇక్కడ ఎవరు పోటీ చేసినా విజయం ఖాయమని ఆయన అన్నారు.

విరమించుకుందా?

మరోక వైపు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన నాయకత్వం ఆయన ఎమ్మెల్యే పదవి విషయంలో మాత్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. సహజంగా పార్టీకి రాజీనామా ఆమోదించిన తర్వాత పార్టీ నాయకత్వం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కు ఈ విషయాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. పార్టీ బీఫారం పై పోటీ చేసి గెలుపొందిన రాజాసింగ్ ను స్పీకర్ ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేసే అవకాశముంటుంది. కానీ బీజేపీ నాయకత్వం మాత్రం రాజీనామాను ఆమోదించి దాదాపు పన్నెండు రోజులవుతున్నా స్పీకర్ కు లేఖ రాయకపోవడంతో తిరిగి రాజీనామాపై ఆలోచన చేస్తుందని చెబుతున్నారు. రాజాసింగ్ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు పక్కా హిందుత్వ వాదిగా ముద్రపడటంతో ఆయనను బయటకు పంపించే ప్రయత్నాన్ని విరమించుకుందని చెబుతున్నారు.

తగ్గినట్లుగానే...

దీనికి తోడు రాజాసింగ్ కూడా బీజేపీ తన రాజీనామా ఆమోదించిన తర్వాత చాలా తగ్గినట్లు కనిపిస్తుంది. రాజీనామా ఆమోదించిన తర్వాత ఎలాంటి పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేయకపోవడంతో పాటు తాను మోదీ, షాలకు విధేయుడినని ప్రకటించుకోవడం కూడా మళ్లీ బీజేపీలో కొనసాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు అర్థమవుతుంది. దీనికి తోడు తాజాగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ చేసిన కామెంట్స్ కూడా ఇందుకు ఊతమిస్తున్నాయి.రాజా భాయ్ ఎక్కడున్నా గౌరవిస్తామని అరవింద్ అన్నారు. ఆయన సస్పెండ్ కాలేదు పార్టీకి రాజీనామా మాత్రమే చేశారన్న అరవింద్, పార్టీ సభ్యత్వం కోసం మిస్ కాల్ ఇచ్చి సభ్యత్వం తీసుకోవచ్చని కూడా తెలిపారు. కొన్ని విషయాల్లో మనస్తాపం చెంది రాజా భాయ్ రాజీనామా చేశారని ధర్మపురి అరవింద్ అనడం కూడా రాజాభాయ్ రిటర్న్ అవుతారన్న టాక్ వినిపిస్తుంది.

# కేటీఆర్ గురించేనా?

హైదరాబాద్,ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల హిందీ భాష ప్రాచుర్యంపై చేసిన వ్యాఖ్యలు దక్షిణాది రాజకీయాల్లో చర్చకు దారితీశాయి. ఆయన నేరుగా ఎవరి పేరునూ ప్రస్తావించకపోయినప్పటికీ, తెలంగాణలోని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గతంలో హిందీ భాషపై చేసిన వ్యాఖ్యలకు పరోక్ష కౌంటర్‌గా పవన్ కళ్యాణ్ మాటలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పవన్ కళ్యాణ్ వాదన: హిందీ ఒక కమ్యూనికేషన్ సాధనం

పవన్ కళ్యాణ్ దక్షిణాదిలో హిందీ భాషా వ్యాప్తికి మద్దతు తెలుపుతున్నారు. ప్రజలు హిందీ నేర్చుకోవాలని, అది ఒక సాధారణ కమ్యూనికేషన్ సాధనంగా ఎదగాలని ఆయన తరచుగా ఉద్ఘాటిస్తున్నారు. "భాషను రాజకీయంగా చూడరాదు" అనే సందేశాన్ని ఆయన పదేపదే ఇస్తున్నారు. తాను చిన్నప్పుడు హిందీని రెండో భాషగా చదివానని, అప్పట్లో ఎటువంటి సమస్యలు లేవని, ఇప్పుడు ఈ భాషపై దుష్ప్రచారం ఎందుకు జరుగుతోందని ఆయన ప్రశ్నిస్తున్నారు.

కేటీఆర్ వైఖరి: హిందీ జాతీయ భాష కాదు

మరోవైపు తెలంగాణలో కేటీఆర్ హిందీ భాషపై పూర్తి భిన్నమైన వైఖరిని తీసుకున్నారు. ఢిల్లీ పాలకులు హిందీని బలవంతంగా మోపే ప్రయత్నం చేయొద్దని, హిందీని జాతీయ భాషగా ప్రచారం చేయడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. "హిందీ జాతీయ భాష కాదు" అని ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద చర్చకు దారితీశాయి.

పవన్ కళ్యాణ్ పరోక్ష దాడి: మోదీ ద్వేషం హిందీపైకి మళ్ళుతోంది

ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ చేసిన తాజా వ్యాఖ్యలు గమనార్హం. "తెలంగాణలోని కొంతమంది నేతలు హిందీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. వారి ఉద్దేశాలు నాకు అర్థం కావడం లేదు. బీజేపీ, మోదీపై ఉన్న ద్వేషం వారి హిందీ భాష పట్ల ఉన్న వైరం లోకి మారిపోయినట్టుంది. కానీ ఇప్పుడే ఈ భాషపై అంత దుష్ప్రచారం ఎందుకు?" అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.పవన్ కళ్యాణ్ స్పష్టంగా కేటీఆర్ పేరును ప్రస్తావించకపోయినప్పటికీ, ఆయన వ్యతిరేకిస్తున్న రాజకీయ నేతలపై ఆయన మరకలు అంటించారనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. ముఖ్యంగా "మోదీ ద్వేషం హిందీపైకి మళ్ళుతోంది" అనే వ్యాఖ్య నేరుగా కేటీఆర్ భావజాలానికి విరుద్ధంగా ఉంది. కేటీఆర్ తరచుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని, ముఖ్యంగా ప్రధాని మోదీపై విమర్శలు చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు కేటీఆర్‌ను ఉద్దేశించినవే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆరెస్సెస్ వర్సెస్ నాన్ ఆరెస్సెస్.. తెలంగాణ బీజేపీలో 'సంఘ్' రాజకీయం!

హైదరాబాద్, ఈటల వంటివారిని ఆరెస్సెస్ భావజాలంతో ఎదిగిన, విద్యార్థి దశ నుంచి.. ఏబీవీపీలో పనిచేసి, కీలక నాయకులుగా ఎదిగిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్, మురళీధర్ రావు తదితర నేతలు పొసగనివ్వడం లేదని బీజేపీ పార్టీ వ్యవహారాలను అతిదగ్గరి నుంచి పరిశీలించే సీనియర్ జర్నలిస్ట్ ఒకరు అభిప్రాయ పడ్డారు. అందుకే ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కకుండా అడ్డుపడ్డారని చెబుతున్నారు. తెలంగాణ బీజేపీ రెండు వర్గాలుగా చీలిపోయిందా? అంటే జరుగుతున్న పరిణామాలు అవుననే చెపుతున్నాయి. ముఖ్యంగా వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరిన నేతలను మొదటి నుంచీ పార్టీలో కొనసాగుతున్న నేతలు పొసగనివ్వడం లేదన్న వాదన గట్టిగానే వినిపిస్తున్నది. ఇతర పార్టీల నుంచి బీజేపీలోకి వచ్చినవారు మళ్లీ ఏదైనా పార్టీలోకి వెళ్లిపోతారన్న అనుమానం పెట్టుకున్న కట్టర్ బీజేపీ నేతలు.. వలస నేతల పట్ల ఆచితూచి స్పందిస్తున్నారని, వారికి పార్టీ పగ్గాలు అందకుండా జగ్రత్త పడుతున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఢిల్లీలో బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి విందుకు ఇతర పార్టీల నుంచి బీజేపీలోకి చేరిన ఎంపీలు హాజరయ్యారు తప్పించి.. బీజేపీలో తొలి నుంచీ ఉండి.. ఇప్పుడు కేంద్రమంత్రులైన జీ కిషన్ రెడ్డి, బండి సంజయ్ హాజరు కాకపోవడం తాజా చర్చలకు తెర తీసింది. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఢిల్లీ విందు సమావేశంలో పాల్గొన్నవారిలో ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, డీకే అరుణ, గోడం నగేశ్, రఘునందన్‌రావు ఉన్నారు. వీరంతా ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరినవారే కావడం గమనార్హం. ఈ విందుకు హాజరుకాకపోవడం ద్వారా వాళ్లు వేరు, మేం వేరు అనే సంకేతాలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఇచ్చారన్న చర్చలు రాజకీయ పరిశీలకుల్లో జరుగుతున్నాయి. ఈటల రాజేందర్‌కు, బండి సంజయ్‌కు మధ్య విభేదాలు బహిరంగమైన నేపథ్యం కూడా ఈ విందుకు ప్రాధాన్యం తెచ్చిపెట్టింది. ఈటల రాజేందర్‌కు బీజేపీలో ఊపిరి సలుపనీయడం లేదనే వాదన ఉన్నది.విద్యార్థి దశలో కమ్యూనిస్ట్ భావజాలంతో ఉన్న ఈటల రాజేందర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆరెస్‌లో చేరి ప్రజా బలం ఉన్న నాయకుడిగా, బీఆరెస్‌లో బలమైన నేతగా ఎదిగారు. కేసీఆర్‌తో వచ్చిన తీవ్ర స్థాయి విభేదాల కారణంగా బీఆరెస్‌ను వీడి బీజేపీలో చేరాల్సి వచ్చింది. నిజానికి బీజేపీ భావజాలానికి ఈటల రాజేందర్ భావజాలానికి పొంతనే లేదు. కమ్యూనిస్టు, ప్రగతిశీల భావాలు కలిగిన ఈటల ఫక్తు మితవాద పార్టీలో చేరడమే అప్పట్లో అందరినీ ఆశ్చర్యపర్చింది. ఆయన రాజకీయ అవసరాలు ఆయనను అటు నడిపించాయి. అయితే.. ఆయన చేరిన దగ్గర నుంచీ రాష్ట్ర స్థాయి బీజేపీ నాయకత్వంతో పొసగని పరిస్థితులు ఉన్నాయని, ఇప్పటికీ అవి కొనసాగుతున్నాయని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. నిజానికి ఈటల చేరిక, హుజురాబాద్ ఉప ఎన్నికలో ఆయన ఘన విజయంతో తెలంగాణలో బీజేపీకి రాజకీయంగా కొంత బూస్టింగ్ వచ్చినట్టయింది. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి లాంటి నేతలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీకి కొంత సానుకూల పరిస్థితులు నెలకొంటున్నాయని భావించే సమయంలో కొత్త నేతలను బీజేపీ నేతలు మనస్ఫూర్తిగా స్వాగతించలేదని తదుపరి పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. అయితే.. ఈటల రాజేందర్‌కు అనతికాలంలోనే ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా అభిమానం లభించింది. కానీ.. ఈటల వంటివారిని ఆరెస్సెస్ భావజాలంతో ఎదిగిన, విద్యార్థి దశ నుంచి.. ఏబీవీపీలో పనిచేసి, కీలక నాయకులుగా ఎదిగిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్, మురళీధర్ రావు తదితర నేతలు పొసగనివ్వడం లేదని బీజేపీ పార్టీ వ్యవహారాలను అతిదగ్గరి నుంచి పరిశీలించే సీనియర్ జర్నలిస్ట్ ఒకరు అభిప్రాయ పడ్డారు. అందుకే ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కకుండా అడ్డుపడ్డారని చెబుతున్నారు. ఈటల రాజేందర్‌కు రాష్ట్రవ్యాప్తంగా ప్రభావితం చేయగల నేతగా పేరుంది. నిత్యం జనాల్లో ఉండే నాయకుడు. ఇటువంటి స్థితిలో ఆయనకు అధ్యక్ష పగ్గాలు అప్పగిస్తే.. తమను దాటిపోతాడని,



అందనంత ఎత్తుకు ఎదుగుతాడని సంఘ్ బీజేపీ నేతలు భావించారని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఆయనపై కమ్యూనిస్టు ముద్ర వేసి అడ్డుపడ్డారని అంటున్నారు. నిజానికి ఇది ఈటల ఒక్కరి కథే కాదని సీనియర్ జర్నలిస్టు గుర్తు చేశారు.

నాగం జనార్దన్‌రెడ్డికీ భంగపాటు

తెలంగాణ ఉద్యమం ఉధృతంగా నడుస్తున్న సమయంలో టీడీపీ రెండు కళ్ల సిద్ధాంతంతో ఉండేది. ఈ వైఖరిని వ్యతిరేకిస్తూ నాటి టీడీపీలో నెంబర్ టూ నాయకుడిగా చలామణీ అయిన నాగం జనార్దన్‌రెడ్డి.. ఆ పార్టీకి రాజీనామా చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ నగారా పేరుతో పార్టీ పెట్టారు. ఆ తర్వాతి రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన బీజేపీలో తన పార్టీని విలీనం చేశారు. అప్పటికే తెలంగాణలో ప్రభావవంతమైన నాయకుడిగా నాగం ఉన్నారు. ఆయనను కూడా బీజేపీలోని సంఘ్ నేతలే బయటకు వెళ్లిపోయేలా పుల్లలు పెట్టారని సీనియర్ జర్నలిస్టు గుర్తు చేశారు.


డీకే అరుణకూ దక్కని అధ్యక్ష పగ్గాలు

బీఆరెస్ ఆపరేషన్ గులాబీతో కాంగ్రెస్ పార్టీ ఛిన్నాభిన్నమైన నేపథ్యంలో నాయకులు చెల్లాచెదురయ్యారు. ఆ సమయంలో మాజీ మంత్రి, సీనియర్ నేత డీకే అరుణ బీజేపీలో చేరారు. ఒక దశలో అరుణకు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కే అవకాశాలపై చర్చ జరిగింది. పార్టీ అధిష్ఠానం ఆమెకు రాష్ట్ర పగ్గాలు అప్పగించే ప్రతిపాదన చేయగా.. సంఘ్ బీజేపీ నేతలు అడ్డుకున్నారనే చర్చలు అప్పట్లో సాగాయి. ఇప్పుడు ఈటల రాజేందర్‌ను సైతం ఇదే సంఘ్ బ్యాచ్ అడ్డుకుంటున్నదనే అభిప్రాయాన్ని పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. వలస నేతలు మళ్లీ వలసపోయే అవకాశాలుంటాయని, అందులోనూ ఈటల రాజేందర్‌కు కమ్యూనిస్టు భావజాలం ఉన్నదని అధిష్ఠానం వద్ద మెలిక పెట్టారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. పార్టీని సిద్ధాంత ప్రాతిపదికన నడపాలంటే.. సంఘ్ మూలాలు ఉన్న వారే అవసరమన్న వాదనను అధిష్ఠానం వద్ద బలంగా వినిపిస్తున్నారని తెలిసింది.

స్నేహ హస్తాన్నీ అందుకోలేదు

బీజేపీలో చేరిన కొన్ని రోజులకే పరిస్థితులు మెల్లగా అవగతం అవుతున్న సమయంలో ఒక సందర్భంలో ఈటల రాజేందర్ సంఘ్ బీజేపీ నాయకత్వానికి స్నేహ హస్తం అందించేందుకు ప్రయత్నించారని ఈ పరిణామాలపై అవగాహన ఉన్న ఒక నాయకుడు చెప్పారు. ఒక పార్టీలోనే ఉన్నందున కలిసి పనిచేద్దామని అంటూ.. కలిసి మాట్లాడేందుకు అవకాశం కోరగా.. ఒక సీనియర్ నేత కరకుగానే నిరాకరించారని విశ్వసనీయంగా తెలిసింది. లక్షణ్ వంటి %ఖిఎ%నాయకులు ఈటల ఎదురుపడి విష్ చేసినా పట్టించుకోకుండా వెళ్లిన సందర్భాలు తాను చూశానని ఈటల సన్నిహితుడొకరు తెలిపారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విందుకు బండి, కిషన్‌రెడ్డి వెళ్లకపోవడానికి కూడా ఇదే కారణమని అంటున్నారు. కాంగ్రెస్, బీఆరెస్‌లతో పాటు ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు ఎంత ప్రజాదరణ ఉన్న వాళ్లైనా సరే.. వారికి సమాన దూరం పాటించాలని, వారిని గుర్తించాల్సిన అవసరం లేదనేది సంఘ్ బీజేపీ నేతల అభిప్రాయంగా తెలుస్తున్నది.

# టీచర్ల బదిలీలు ఇంకెప్పుడు?



హైదరాబాద్,గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు లేక ఉపాధ్యా యులు ఉన్నా విద్యార్థులు లేక అనేక పాఠశాలలు మూతపడ్డాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి, ఉపాధ్యాయు ల పోస్టులను భర్తీ చేయడం, ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీ లు చేయడం, ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో మౌలిక సదు పాయాలు కలిపించడం, ఎప్పుడులేని విధంగా వేసవి సెలవుల్లోనే ఉచితంగా పంపిణీ చేసే పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాంలను సరఫరా చేయడం, పాఠశాలలలో కంప్యూటర్, ఇంటర్నెట్, ఉచితంగా కరెంటు సరఫరా చేయడంతో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల రూపు రేఖలు మారిపోయి అనేక మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల నుండి ప్రభుత్వ బడుల వైపు మొగ్గు చూపుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో 2025 -26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు ప్రశ్నార్థకంగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ప్రధానోపాధ్యాయుల, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు చేయనున్నట్లు సీనియారిటీ లిస్టలను తయారు చేశారు. కొంతమంది సీనియర్ ఉపాధ్యాయులు బదిలీలు చేసి పదోన్నతులు ఇవ్వాలని కోరడంతో పదోన్నతుల విషయంలో అధికారులు డోలాయమానంలో పడ్డారు. ముందు పదోన్నతులు ఇవ్వడంతో జూనియర్‌లకు మంచి పోస్టింగ్‌లు దక్కి సీనియర్‌లకు అన్యాయం జరుగుతుందని సీనియర్ ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలకు నేడో రేపో నోటిఫికేషన్ విడుదల కానుండడంతో ఎలక్షన్ కోడ్ వలన ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు జరగడం అసాధ్యం అని అంటున్నారు. కేంద్రప్రభుత్వం జనగణన కోసం ఉత్తర్వులు జారీ చేయడంతో 2027 వరకు బదిలీలు, పదోన్నతులు జరగడమనేది అసంభవం అంటున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020 (ఎన్.ఇ.పి) ప్రకారం 5ం3ం3ం4 విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుండడంతో నూతన విద్యా విధానం 2020 అమలు చేస్తే పదోన్నతులు ఏ విధంగా ఇస్తారో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్క్ అడ్జెస్ట్ మెంట్ అంటూ అదనంగా ఉన్న ఉపాధ్యాయులను జిల్లా పరిధిలో బదిలీలు చేసుకోవడానికి జిల్లా కలెక్టర్‌లకు అధికారులు ఇవ్వడంతో బదిలీలకు బ్రేక్ పడినట్టే అని అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియను ప్రారంభిస్తే నెల, నెల పదిహేను రోజులు పడుతుందని కొంత మంది ఉపాధ్యాయ సంఘాల నాయకులు వక్రభాష్యం చెబుతున్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించిన తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వారం రోజుల్లో పూర్తి చేయవచ్చని అంటున్నారు.కొంత మంది ఉపాధ్యాయ సంఘాల నాయకులు కావాలనే ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు ఆటంకం కలిగిస్తూ రాక్షసానందం పొందుతున్నారని ఉపాధ్యాయులు అంటున్నారు. గత పదిహేను, ఇరవై సంవత్సరాలుగా ఒకే క్యాడర్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పదోన్నతులు వస్తాయని ఆశపడుతున్న సమయంలో ఆటంకాలు కలిగించడం శోచనీయమని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు లేక ఉపాధ్యాయులు ఉన్నా విద్యార్థులు లేక అనేక పాఠశాలలు మూతపడ్డాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి, ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం, ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేయడం, ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కలిపించడం, ఎప్పుడులేని విధంగా వేసవి సెలవుల్లోనే ఉచితంగా పంపిణీ చేసే పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాంలను సరఫరా చేయడం, పాఠశాలలలో కంప్యూటర్, ఇంటర్నెట్, ఉచితంగా కరెంటు సరఫరా చేయడంతో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల రూపు రేఖలు మారిపోయి అనేక మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల నుండి ప్రభుత్వ బడుల వైపు మొగ్గు చూపుతున్నారు. కొన్ని జిల్లాలలో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో అడ్మిషన్లు పూర్తి అయ్యాయి అనే బోర్డులు పెట్టిన స్థానిక నాయకుల నుండి, శాసన మండలి, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, కేంద్ర, రాష్ట్ర మంత్రుల నుండి ఐఎఎస్, ఐపిఎస్ ఉన్నతోన్నత అధికారుల నుండి ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం సిఫారసు లేటర్‌లు తేవడం ఫోన్‌లు చేయించడం చేస్తున్నారు.ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు బాసర, మహబూబ్‌నగర్‌లలో గల ఐఐఐటి (త్రిపుల్ ఐటి) లలో సీట్లను కేటాయించడం, పాలిటెక్నిక్ కళాశాలలలో సీట్లను కేటాయించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రభుత్వ బడుల వైపు మొగ్గు చూపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని శాఖలకు మంత్రులను కేటాయించి విద్యా శాఖ స్వయంగా పర్యవేక్షించడంతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, పంచాయతీ రాజ్, రెసిడెన్షియల్, మోడల్ స్కూల్ లలో సమస్యలను సులభంగా గుర్తించి పరిష్కరించడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. గత దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి, నిర్లిప్తతకు గురైన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడిన పడడంతో పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన, ఇబిసి వర్గాల ప్రజలు ఆనందంతో ఉన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ చేసిందే మీరు

హైదరాబాద్,ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి నేతలు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని.. ఆ అవసరం తమ నాయకుడు, సీఎం రేవంత్‌రెడ్డికి లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బిఆర్ఎస్ తాము చేసిన పనులు ఇతరులు చేస్తారని భ్రమిస్తున్నారని మండిపడ్డారు. తమ హయాంలో చేసిన ఫోన్ ట్యాపింగ్‌పై సమాధానం చెప్పాలన్నారు. వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కొత్త డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. సిఎం రేవంత్ సమర్థుడని చెప్పారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజాస్వామ్యం ఉన్న పార్టీ మాది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వం. మా మంచి పాలనను ఓర్వలేక విష ప్రచారం చేస్తున్నారు. ప్రతిపక్ష పాత్ర కూడా కేసీఆర్ సరిగా నిర్వహించలేక పోతున్నారు. ఇప్పటికే భారాసకు ప్రజలు బుద్ధి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే జరుగుతుంది. ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతూ విమర్శించడం సరికాదు. మీలా ట్యాపింగ్‌తో రాజకీయాలు చేయాల్సిన అవసరం మా ముఖ్యమంత్రికి లేదు. మాకు మా నాయకుల మీద నమ్మకం, విశ్వాసం ఉంది. గత ప్రభుత్వంలో భార్యాభర్తలు, సినీతారలు, జడ్జిలు మాట్లాడిన కాల్స్ ట్యాప్ చేశారని ఆది శ్రీనివాస్ అన్నారు. ఇవన్నీ త్వరలోనే బట్టబయలు అవుతాయన్నారు. వీటికి సమాధానం చెప్పాలన్నారు.

# ఇవాళ కిక్ బ్యాక్స్..

అమరావతి,జగన్ స్టైలే వేరబ్బా. చాలా మంది చంద్రబాబే సంపద సృష్టిలో టాప్ అంటారుగానీ అదంతా ఉట్టిది. ఇది కేవలం రాష్ట్రానికి సంబంధించిన వ్యవహారం. అదే సొంతంగా సంపాదించడంలో జగన్ తర్వాతే ఎవరైనా. గతంలో తండ్రి అడ్డు పెట్టుకుని క్విడ్ ప్రో కో ద్వారా భారీ ఎత్తున అవినీతికి తెరలేపారా? అదే ఇప్పుడు మద్యం కుంభకోణంలో వినిపిస్తున్న కొత్త పదజాలం.. కిక్ బ్యాక్స్. ఈ కిక్ బ్యాక్స్ ఇప్పుడు కరప్షన్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్.కేసిరెడ్డి నుంచి చెవిరెడ్డి వరకూ ఏ1 టు ఏ 38 ఒక సిండికేట్ గా ఏర్పడి.. వీరు చేసిన విధ్వంసం విలువ 3500 కోట్లు. ఈ మొత్తం నాలుగైదు చేతులు మారి ఫైనల్ గా చేరింది జగన్ కే అంటారు. ఛార్జ్ షీట్ లో కూడా జగన్ పేరు ప్రముఖంగానే ప్రస్తావించారు. అయితే జగన్ కి చేరినట్టు గల ఆధారాలు సంపాదించడం అంత తేలికేనా? అన్నదొక ప్రశ్న.గతంలో కూడా జగన్ ఇలాగే.. క్విడ్ కో ప్రో ద్వారా ఎవరికీ చిక్కకుండా చేసిన హడావిడి హంగామా పత్రికల్లో కనిపించింది తప్ప.. పెద్ద గొప్పగా జగన్ ఇరుక్కున్నదేం లేదు. పైపెచ్చు లక్ష కోట్లని చెప్పి చివరికి తేల్చింది 12 వందల కోట్లకన్నా మించి లేదు. దానికి తోడు అవన్నీ కూడా తండ్రి హయాంలో జరిగినవి. కాబట్టి ఇవేవీ పెద్ద నిలబడే కేసులు కావన్న కోణంలో ఉండవల్లి లాంటి వారినోటి నుంచి వినవచ్చిందీ వినే ఉంటాం.ఇపుడీ లిక్కర్ కేసు పరిస్థితేంటి? అన్నదొక చర్చ. ఇందులో పెద్ద పెద్ద తిమింగలాలు బయట పడతాయి, ప్రపంచంలో అతి పెద్ద మద్యం కేసు అని మంత్రి కొల్లు చెబుతున్నారుగానీ.. అతి పెద్ద తిమింగలం ఎవరు? ఆ తిమింగలాన్ని ఎలా అరెస్టు చేస్తారంటే అందుకు తగిన ఆధారాలున్నట్టే కనిపించడం లేదు. రాజ్ కేసిరెడ్డి నుంచి చెవిరెడ్డి వరకూ సాగించిన ఈ లిక్కర్ లీలలో సొమ్మంతా జగన్ కి చేరినట్టు చెబుతున్నారు కానీ అందుకు తగిన ఆధారాలు కేవలం నోటిమాటలుగానే తెలుస్తున్నాయి. ఈ వాంగ్మూలాలతో జగన్ ని బుక్ చేయడం అంటే సాధ్యమయ్యే పనేనా? అన్నది మరొక ప్రశ్న.జగన్ ఎప్పుడూ తన వైపు తప్పు ఉండేలా చేసుకోరు. అది క్విడ్ ప్రో కోలో అయినా, కిక్ బ్యాక్స్ వ్యవహారంలో అయినా. ఎవరెంత మొత్తుకున్నా.. ఆయనకంటూ ఒక లూప్ హోల్ పెట్టుకుని అందులోంచి తప్పించుకోవడం తనదైన కరప్షన్ స్టైల్. కాబట్టి ఆ తిమింగలం అంత తేలిగ్గా చిక్కేది కాదని అంటారు కొందరు న్యాయనిపుణులు.

# బీజేపీకేనా ?

అమరావతి,దేశంలో ఒక ఎన్నికకు రంగం సిద్ధం అయింది. సోమవారం రాత్రి అకస్మాత్తుగా ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్ తన పదవికి రాజీనామా చేసి సంచలనం రేపారు. అయితే అది ఇండియా కూటమికి దేశ ప్రజలకు మాత్రమే సంచలనంగా నమోదు అయినది. ఎన్డీయే కూటమి నింపాదిగానే వ్యవహరించింది.జగదీప్ ధన్ ఖర్ రాజీనామా ఆమోదం కొత్త ఉప రాష్ట్ర పతి ఎన్నిక కోసం కేంద్ర ఎన్నికల సంఘం రంగంలోకి దిగడం వంటి పరిణామాలు చకచకా జరిగిపోయాయి. ఉప రాష్ట్రపతిని లోక్ సభ రాజ్యసభ ఎంపీలు కలిసి ఉన్న ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. అక్కడ మెజారిటీని బట్టి కొత్త ఉప రాష్ట్రపతి వస్తారు.ప్రస్తుతం ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీయే కూటమికే మెజారిటీ ఉంది. ఇక ఎన్నిక అంటూ జరిగితే ఇండియా కూటమి నుంచి తమ అభ్యర్థిని పోటీలో పెట్టడం ఖాయం. ఏపీ విషయానికి వస్తే ఎన్డీయే అధికారంలో ఉంది. మొత్తం పాతిక లోక్ సభ ఎంపీలలో 21 మంది ఎన్డీయేకు ఉన్నారు. అలాగే మొత్తం 11 మంది రాజ్యసభ సభ్యులలో నలుగురు ఎన్డీయేకు ఉన్నారు. అటే పాతిక ఓట్లు అన్న మాట. టీడీపీ జనసేన బీజేపీకి చెందిన ఎంపీల ఓట్లు ఇవి.ఇక విపక్షంలో వైసీపీ ఉంది. ఆ పార్టీకి లోక్ సభలో నలుగురు ఎంపీలు ఉన్నారు. రాజ్యసభలో ఏడుగురు ఎంపీలు ఉన్నారు. అలా 11 మంది ఎంపీల బలం వైసీపీకి ఉంది. ఇక ఏ ఎన్నిక అయినా తన బలం కంటే ఎక్కువ సాధించి జాతీయ స్థాయిలో ఇండియా కూటమిని దెబ్బ తీయడం ఎన్డీయే వ్యూహంలో భాగం. ఆ విధంగా చూస్తే అటు ఎన్డీయే ఇటు ఇండియా కూటమి కాకుండా తటస్థ పార్టీలు ఉన్నాయి. అవి ఏపీలో వైసీపీ, ఒడిషాలో బిజూ జనతాదళ్, తెలంగాణాలో బీఆర్ఎస్, జాతీయ స్థాయిలో ఆప్, అలాగే బీఎస్పీ లాంటివి.ఇక ఏపీ వరకూ చూసుకుంటే ఈ కీలకమైన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ ఎవరికి మద్దతుగా నిలుస్తుంది అన్నది చర్చగా ఉంది. 2022లో జరిగిన రాష్ట్రపతి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ ఎన్డీయే అభ్యర్థులకు ఓటేసింది. అపుడు ఏపీలో వైసీపీ అధికారంలో ఉంది. విపక్షంలో ఉన్న టీడీపీ కూడా ఎన్డీయే అభ్యర్థులకు ఓటేసింది. అలా ఏపీలో మొత్తం ఎంపీల ఓట్లు ఎన్డీయేకే పడ్డాయి.ఇపుడు కూడా అలాగే జరుగుతుందా అన్న చర్చ అయితే ఉంది కానీ ఏపీలో రాజకీయం చాలా మారింది. వైసీపీ విపక్షంలోకి వచ్చిన దగ్గర నుంచి చాలా రకాలుగా ఇబ్బందులు పడుతోంది. అంతే కాదు ప్రస్తుతం లిక్కర్ స్కాం వ్యవహారం పీక్స్ కి చేరింది. వైసీపీకి చెందిన బిగ్ షాట్స్ ని జైలులో వేస్తున్నారు.ఈ క్రమంలో వైసీపీ వైఖరిలో మార్పు ఏమైనా ఉంటుందా అన్నదే చర్చగా ఉంది. అయితే కేంద్రంలోని బీజేపీ పెద్దలతో వైసీపీ అధినేత జగన్ కి మంచి రిలేషన్స్ ఉన్నాయని ప్రచారంలో ఉంది. ఇక బీజేపీ పెద్దల విషయం తీసుకుంటే వారు ఎపుడూ ఒకరినే నమ్ముకోరు. పైగా కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బలపడరాదు అన్నది వారి కోరిక. అందుకే టీడీపీతో చెలిమి చేస్తూనే వైసీపీకి కూడా 2014 నుంచి 2019 దాకా పరోక్ష మద్దతు ఇస్తూ వచ్చారు.ఇపుడు కూడా అలాంటి అవగాహన ఉంటుందని అనుమానాలు అయితే ఉన్నాయి. మరో వైపు చూస్తే వైసీపీ గడచిన రాష్ట్రపతి ఎన్నికల్లో కూడా ఎన్డీయే అభర్థులకే తమ పార్టీ తరఫున ఓటేయించారు అని చెబుతున్నారు. ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి వైపు ఉండరని చెబుతున్నారు. అందువల్ల జగన్ మద్దతు ఎన్డీయేకే ఉంటుంది అని చెబుతున్నారు.ఇక జాతీయ స్థాయిలో చూస్తే ఉప రాష్ట్రపతి ఎన్నికల వేళ ఎలక్టోరల్ కాలేజీలో మొత్తం లోక్ సభ రాజ్యసభ ఎంపీల ఓట్లు 786 అయితే ఎన్డీయేకు 422 మంది ఎంపీల మద్దతు ఉంది.

# బిసి ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటే దేశవ్యాప్త ఉద్యమం



న్యూఢిల్లీ,బీసీ బిల్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సి అనివార్యతను కాంగ్రెస్ పెద్దలకు సీఎం రేవంత్ బృందం వివరించింది. ఈ సందర్భంగా ముఖ్యంగా కులగణన తీరుతెన్నులపై రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. ఏయే కులాలు ఎంత శాతం ఉన్నాయో అడిగారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ఎంత ఉందో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కులగణన విధానంపై పూర్తిగా సమాచారం తీసుకున్నారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన బీసీ బిల్లు ఆర్డినెన్స్ ను కేంద్రం ఒప్పుకోకపోతే దేశ వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బీసీ బిల్లుపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని అన్నారు. అసెంబ్లీలో ఓటేసిన బీజేపీ.. ఇప్పుడు మెలిక పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాంచందర్ రావు స్టేట్ మెంట్.. బీసీలకు వ్యతిరేకం అని చెప్పకనే చెబుతోందని అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ కూడా బీసీలకు అన్యాం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో తగ్గించి మోసం చేశారని విమర్శించారు. ఢిల్లీలో మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన కీలక సమావేశం అనంతరం తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విధివిధానాలు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలపై చర్చించామన్నారు. అలాగే తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయ బద్దంగా చేసిన తీరుపై పార్టీ అగ్ర నేతలకు వివరించామని, రెండు గంటలపాటు- సమావేశం జరిగిందన్నారు. మేం ఇచ్చిన సమాచారాన్ని రాహుల్ గాంధీ, ఖర్గే విన్నారని, కేంద్రంలో పెండింగ్లో ఉన్న బిల్లులపై వారికి వివరించామన్నారు. గవర్నర్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన బిల్లులు ఇక్కడ పెండింగ్ లో ఉన్నాయన్నారు. దీని కోసం రాష్ట్రం పంపిన బిల్లుల ఆమోదానికి కేంద్రంతో పోరాడాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఇంకా సుప్రీం కోర్టు రిజర్వేషన్ల క్యాప్ ను తొలగించేందుకు కేంద్రం పై ఒత్తిడి తెచ్చేలా పార్లమెంట్ లో పోరాడాలని కోరినట్లు- తెలిపారు. మొత్తానికి తెలంగాణ ప్రభుత్వం చేయాల్సింది చేసింది.. కేంద్రం వద్ద పెండింగ్ లో ఉందని పేర్కొన్నారు. మరోవైపు, బీజేపీ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉందన్నారు. శాసనసభలో బీజేపీ ఓటు- వేసింది.. కానీ, కేంద్రం వద్దకు వచ్చే సరికి బీజేపీ యూటర్న్ తీసుకుందని తెలిపారు. దీనిపై 9వ షెడ్యూల్ లో చర్చ జరిపేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు. అంతేకాకుండా తాము ఇండియా కూటమిలో ఉన్న అన్ని పార్టీల నేతలతో మాట్లాడుతామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ఎంపీలకు కుల గణనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు ఇస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని.. ఒకవేళ కేంద్రం ఆమోదం తెలపకుంటే.. రాహుల్ నేతృత్వంలో ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఉపరాష్ట్రపతి రేసులో కేసీఆర్..? నిజమెంత?

హైదరాబాద్,ఔను.. మీరు చదివింది నిజమే. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పేరు ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారంలోకి వచ్చింది. బీజేపీ తెరవెనుక పెద్ద వ్యూహం పన్నిందని, దీనికి కేసీఆర్ కూడా ఓకే చెప్పారని ప్రచారంలో కీలక భాగంగా చర్చ జరుగుతోంది. దీనిపై తెలంగాణలోని పత్రికలు కూడా ఇప్పుడిప్పుడే కథనాలు రాయడం మొదలుపెట్టాయి.దీనితో ఏం జరుగుతుందో? అసలు ఈ ప్రచారంలో ఎంత నిజం ఉంది? అనే అంశాలు రాజకీయ పరిశీలకుల్లో ఆసక్తిని రేపుతున్నాయి .ఎప్పటి నుంచో బీజేపీబీఆర్ఎస్ మధ్య తెరచాటు బంధం కొనసాగుతోందని కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. మద్యం కుంభకోణంలో బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత అరెస్టు, తర్వాత ఆమె బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బీజేపీ బీఆర్ఎస్ మధ్య ఏదో మౌన ఒప్పందం జరిగిందన్న చర్చ మొదలైంది.కవిత కూడా గతంలో చెప్పినట్లు, తాను జైలులో ఉన్న సమయంలో బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలన్న విషయం చర్చకు వచ్చిందని, కానీ తాను ఒప్పుకోలేదని బాంబు పేల్చారు.ఇక, పార్టీ ప్లీనరీలో కేసీఆర్ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించినా బీజేపీపై మాత్రం నొప్పి తగలకుండా వ్యవహరించారు. ఈ విషయాన్ని కవిత తన తండ్రికి రాసిన ' లేఖలో కూడా ప్రస్తావించారు.ఇవన్నీ కలిపి చూస్తే, బీఆర్ఎస్ బీజేపీ మధ్య తెరవెనుక పాలు పంచుకుంటున్నాయా? అన్న కోణంలో రాజకీయ చర్చలు వేగంగా సాగుతున్నాయి.వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీజేపీ బలపడాలని కేంద్ర



వ్యూహకర్తల లక్ష్యం. కానీ ఒంటరిగా సాధ్యం కాదని అర్థమైన తర్వాత బలమైన బీఆర్ఎస్‌తో కలిసి ముందుకు సాగాలనే ఆలోచన తెరపైకి వచ్చిందని వార్తలు వస్తున్నాయి.విలీన ప్రతిపాదనలో భాగంగా వచ్చే ఎన్నికల్లో గెలిస్తే సీఎం పోస్టు బీజేపీకి, డిప్యూటీ సీఎం బీఆర్ఎస్‌కి ఇవ్వడం, అంతకంటే ముందే కేసీఆర్‌కు ఉపరాష్ట్రపతి పదవిని ఇచ్చి ఆయనను సంతృప్తి పరచడం ద్వారా వ్యూహాన్ని వేగవంతం చేయాలనే భావన బీజేపీ శిబిరంలో నడుస్తోందన్న చర్చ బలంగా వినిపిస్తోంది.ఇక వీటిలో నిజమెంత? అనేది వేచి చూడాల్సిన విషయమే.

# సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలకు రక్షణ

విజయవాడ,సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలను రక్షించేందుకు ఏపీటీఎస్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలిపారు. గురువారం విజయవాడ ఆర్ అండ్ బీ బిల్డింగ్ లోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలోమన్నవ మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటలూ ఐటీఇన్ ఫ్రాస్టక్చర్ ను పర్యవేక్షిస్తూ ముందస్తు హెచ్చరికలు అందిస్తూ ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) కీలక భూమి పోషిస్తుందన్నారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన, తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీఅవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. దీనివల్ల సైబర్ నేరాలకు నేరగాళ్లు ఏ విధంగా నేరాలకు పాల్పడుతున్నారు అనే విషయాలతోపాటుమోసపోయిన అనంతరం ఎలా ఫిర్యాదు చేయాలి అనే విషయాలపై అవగాహన సదస్సుల్లో తెలియ జేస్తామన్నారు. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయా యని సాంకేతికత ద్వారా వీటిని అరికట్ట వలసిన అవసరం ఉందన్నారు. సైబర్ సెక్యూరిటీ రంగంపై ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన విద్యార్థులు మరియు ఐటీ- నిపుణులకు శిక్షణ కోసం రాష్ట్రస్థాయి సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్ ను నిర్వహించడం జరిగిందని, అందులో ఎంపికైన వారికి ఆరు నెలలపాటుసైబర్ సెక్యూరిటీ లో శిక్షణ ఇచ్చామని, శిక్షణా కాలంలో నెలకు రూ. 10 వేల స్టయ్ ఫండ్ అందించామన్నారు. అనంతరం ఇంటర్న్ షిప్ పూర్తిచేసిన 30 మందికి సర్టిఫికెట్స్ ను అందించామన్నారు. సైబర్ సెక్యూరిటీ లో నిపుణులుగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి దేశ, విదేశాల్లో అనేక ఐటీ కంపెనీల్లో అవకాశాలున్నాయన్నారు. సైబర్ నేరగాళ్లు డేటాను దొంగిలించటం, బెట్టింగ్ యాప్ ల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించి దోచుకుంటున్నారని అంతేకాకుండా వ్యాపార సంస్థల వ్యాపారాలపై దాడులు చేసి వారిన ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నారన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా



విస్తృత ప్రచారం చేయిస్తున్నామ న్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు సైబర్ మోసాలపై చర్యలకు ఆదేశించాం న్నారు. 2013 లో సైబర్ సెక్యూరిటీపై కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని ఆ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 2017 లో సైబర్ సెక్యూరిటీ- పాలసీని తీసుకొచ్చిందని దానికి ఏపీటీఎస్ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2018 లో ఏపీ సైబర్ సెక్యూరిటీ ఆపరేషనల్ సెంటర్ ను ఏర్పాటు చేశారన్నారు. ఈ సంస్థ ప్రభుత్వ విభాగాలకు సైబర్ సెక్యూరిటీ ముప్పు రాకుండా నిరంతరం పర్యవేక్షించే ప్రత్యేక కేంద్రమన్నారు. ఏపీటీఎస్ తన సైబర్ సెక్యూరిటీఆడిట్ సేవలను ప్రభుత్వ సెక్టార్ లోనే కాకుండా ప్రైవేట్ సెక్టార్ లోకి కూడా విస్తరించా లని అంతేకాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలని లక్ష్యం గా పెట్టుకున్నామన్నారు. తద్వారా ఏపీకి సైబర్ సెక్యూరిటీఆడిటింగ్ మీద వచ్చే ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను సెక్యూర్డ్ డిజిటల్ ఫ్యూచర్ గా నిర్మించడానికి యువతను నడిపించే లక్ష్యయంగా ఏపీటీఎస్ పనిచేస్తుందని చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలియజేశారు.

# భారతీయులకు ఉద్యోగాలు ఇవ్వొద్దు..



అమెరికా,అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా భారతీయులకు ఐటీ ఉద్యోగాల విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. డొనాల్డ్ ట్రంప్ ఇటీవల జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సులో చేసిన వ్యాఖ్యలు భారతీయులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రముఖ టెక్ కంపెనీలకు ఆయన ఇచ్చిన సూచనలు వేలాది మంది భారతీయ ఐటీ నిపుణులకు ఆందోళన కలిగిస్తున్నాయి.

-భారతీయుల నియామకం వద్దని హెచ్చరిక

ట్రంప్ తన ప్రసంగంలో టెక్ కంపెనీలు తమ నియామకాలను విదేశాల్లో కాకుండా అమెరికాలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. "గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు భారత్‌లో ఉద్యోగులను నియమించుకోవడం మానేయాలి. అమెరికన్లకు ఉద్యోగ అవకాశాలు అందించడంపై కంపెనీలు దృష్టి పెట్టాలి" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాల్లో పెట్టుబడులు పెడుతూ, స్వదేశ ఉద్యోగులను నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని ఆయన విమర్శించారు.

-గ్లోబలిస్ట్ మైండ్‌సెట్‌పై మండిపాటు

టెక్ దిగ్గజాల గ్లోబలిస్ట్ దృక్పథాన్ని ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకించారు. "చిన్న, మధ్య తరహా అమెరికన్లు ఈ సంస్థల వల్ల దూరంగా పడిపోతున్నారు. కంపెనీలు అమెరికాలో లాభాలు పొందుతూ.. భారతదేశం, చైనాలాంటి దేశాల్లో పెట్టుబడులు పెట్టడం అన్యాయమే" అని ఆయన విమర్శించారు.

– అభివృద్ధిపై మూడు కీలక ఉత్తర్వులు

ఈ సమావేశంలో ట్రంప్ మూడు కీలక ఉత్తర్వులపై సంతకాలు చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయడం. ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చెందే %ూ×% టూల్స్‌ను రాజకీయంగా తటస్థంగా ఉంచడం. ఎదుగుదలలో ఉన్న ఆటంకాలను తొలగించడంపై ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు అమెరికాలోనే ఉన్న సంస్థలకు మరింత బలాన్ని ఇస్తాయని, విదేశీ ఆధారాన్ని తగ్గించేందుకు ఉపకరిస్తాయని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

-ఎన్నికల స్పృహతో వ్యాఖ్యల సమరం

ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ఆయన 2028 అధ్యక్ష ఎన్నికల సమరానికి సన్నద్ధమవు తున్న తరుణంలో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "అమెరికా ఫస్ట్" అనే నినాదంతో ఆయన గత పాలనలో తీసుకున్న నిర్ణయాలే ఇప్పుడు మళ్లీ పునరావృతమవుతున్నాయి. అమెరికా ఉద్యోగుల కోసం పోరాడుతున్నానని, విదేశీయులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం అన్యాయమని ఆయన స్పష్టం చేశారు.

# మంత్రివర్గంలో మార్పులు...టీడీపీ క్లారిటీ ఇచ్చేసిందిగా !

అమరావతి,ఏపీలో మంత్రివర్గ విస్తరణ అంటూ గత కొన్నాళ్ళుగా మీడియాలో పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. వారు ఇన్ అని వీరు అవుట్ అని కూడా పెద్ద హెడ్డింగులు పెట్టి మరీ న్యూస్ రాస్తున్నారు. ఇక ఎవరు ఎందుకు మాజీలు అవుతారో ఎవరు ఎందుకు కాబోయే మంత్రులుగా ముందుకు వస్తారో కూడా విశ్లేషిస్తున్నారు.ఇవన్నీ పీక్స్ కి వెళ్ళిపోయాయి. ఇక ముహూర్తాలు సైతం ఫిక్స్ చేసేశారు. ఆగస్టు నెలలో 6 నుంచి 15 మధ్యలో మంత్రివర్గంలో మార్పులు ఖాయమని ఆరు నుంచి ఎనిమిది మంత్రుల దాకా మాజీలు అవుతారని కూడా ప్రచారం సాగింది.ఈ తరహా ప్రచారానికి టీడీపీ చెక్ పెట్టేసింది. మంత్రి వర్గ వస్తరణ కానీ మార్పులు కానీ జరిగేది లేదని కూడా ఫుల్ క్లారిటీగా చెప్పేసింది. వచ్చే నెల 6 న మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వస్తున్న వార్తలు కానీ జరుగుతున్న ప్రచారం కానీ తప్పు అని టీడీపీ అధికారికంగా ఖండించింది. కూటమి ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణ చేస్తుందని ఊహాగానాలు చేస్తున్నారు అని మండిపడింది.అభూతకల్పన తో రాసే కథనాలు పూర్తిగా అబద్ధాలు అని వ్యాఖ్యానించింది. సుపరిపాలనలో తొలి అడుగు ఏడాది పూర్తి అయిన శుభ సందర్భంగా ప్రభుత్వం ఉత్సాహంగా ముందుకు సాగుతూంటే ఇటువంటి తప్పుడు కథనాలతో తప్పు దారి పట్టించేందుకు కొనరు ప్రయత్నిస్తున్నారు అని ఫైర్ అయింది.ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రులు అంతా పూర్తి కో ఆర్డినేషన్ తో పనిచేస్తున్నారు అని కూడా స్పష్టం చేసింది. దాంతో మంత్రివర్గంలో ఇక మార్పులు కానీ



చేర్పులు కానీ ఉండవని అర్థం అయింది. అదే సమయంలో ఆగస్టు ముహూర్తాలు లేవు, గండాలు అంతకంటే లేవు అని కూడా అంటున్నారు.తెలుగుదేశం పార్టీ అధికారికంగా ఈ విధంగా ఖండించడంతో తరచూ వస్తున్న ఈ తరహా వార్తలను చూసి ఆలోచనలో పడిన కొందరు మంత్రులు కానీ వారి అనుచరులు అభిమానులు కానీ ఫుల్ ఖుషీ అవుతున్నారు ఇదిలా ఉంటే గతసారి జరిగిన మంత్రివర్గ సమావేశంలో మంత్రుల తీరు మీద ముఖ్యమంత్రి ఆగ్రహించినట్లుగా వార్తలు వచ్చాయి.కొత్త వారు వస్తారు అని అన్నట్లుగా ప్రచారం సాగింది. దాంతోనే పెద్ద ఎత్తున ఈ విధంగా వార్తలు వచ్చాయి. ఇపుడు చూస్తే మంత్రివర్గంలో ఏ మార్పులు లేవని కూటమి పెద్దన్న తెలుగుదేశమే చెప్పినందువల్ల అంతా హాయిగా ఊపిరి పీల్చుకోవచ్చు అని అంటున్నారు.

# నితీష్... చంద్రబాబు... బీజేపీ ప్లాన్ అదేనా ?




న్యూఢిల్లీ,బీజేపీకి ప్రాణ మిత్రులు వారు. ఈ మాట ఎందుకు అనాల్సి వస్తోంది అంటే కేంద్రంలో ముచ్చటగా మూడవసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందంటే ఏపీ నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు, బీహార్ నుంచి జేడీయూ అధినేత నితీస్ కుమార్ అతి ముఖ్య కారణలు. వారి ఎంపీల మద్దతే ఎన్డీయేకు ప్రాణ వాయువుగా నిలుస్తోంది. అందుకే వారు బీజేపీకి ప్రాణ మిత్రులు కిందనే లెక్క.అయితే ఈ ఇద్దరు ప్రాణ మిత్రుల విషయంలో బీజేపీ ఆలోచనలు ఎలా ఉన్నాయన్నదే చర్చగా ఉంది. ప్రస్తుతం ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి పదవికి బీహార్ సీఎం నితీష్ కుమార్ కి ఇవ్వాలని కాషాయం పార్టీ ఆలోచలను చేస్తోంది అని ప్రచారం సాగుతోంది. ఈ ప్రచారం మేరకే చూసుకున్నా బీజేపీ ఈ ప్రతిపాదన చేస్తోంది అంటే వెనక వ్యూహాలను రాజకీయ వర్గాలకు తెలియనివి కావు. జేడీయూని తగ్గించి వీలైతే తమలో కలుపుకుని బీహార్ ని సోలోగా ఏలాలన్నదే బీజేపీ పెద్దల ఆశ అని అంటున్నారు.నిజానికి నితీష్ కుమార్ విషయం చూస్తే నిన్నటి వరకూ ఏ బాదరా బంధీ లేని రాజకీయ నాయకుడు. వారసత్వ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆయనకు ఒక్కడే కొడుకు నిశాంత్ కుమార్. అయితే నితీష్ ఊరుకున్నా జేడీయూ క్యాడర్ ఊరుకోవడం లేదు. అందుకే నిశాంత్ కుమార్ ని రంగాంలోకి దింపింది. ఆయనను నితీష్ కుమార్ తరువాత నాయకత్వం బాధ్యతలు తీసుకునేలా పావులు కదుపుతోంది.అంటే జేడీయూ నితీష్ కుమార్ తో ఆగిపోవడం లేదు. సరిగ్గా ఇక్కడే బీజేపీ ఇబ్బంది పడుతోంది. అందుకే నితీష్ ని ఉప రాష్ట్రపతిగా చేసి తాము బీహార్ పీఠం మీద కూర్చోవాలని చూస్తోంది. కానీ జేడీయూ నుంచి అంతగా సానుకూలత వ్యక్తం కావడంలేదు అని అంటున్నారు. ఇక ఏపీ సీఎం చంద్రబాబు విషయానికి వస్తే ఆయనకు కూడా ఢిల్లీ స్థాయిలో ఏదైనా రాజ్యాం బద్ధమైన పదవికి ఇవ్వడమో ఏదో చేసి ఏపీలో కూడా విస్తరించాలన్న వ్యూహాలు ఉన్నాయని చెబుతున్నారు. అంతవరకూ ఎందుకు ఉప రాష్ట్రపతి పదవి విషయంలోనే నితీష్ తో పాటు చంద్రబాబు పేరు కూడా ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చింది.నిజానికి తన రోజు వారీ జీవితంలో 18 గంటలకు పైగా రాజకీయాలకే కేటాయించే చంద్రబాబు రాజ్యాంగ బద్ధ పదవిలో కుదురుకోరు అని అంటారు. పైగా ఆయన ఏపీలో ఎరిన్ని ఏళ్ళ పాటు సీఎం గా ఉండాలని క్యాడర్ కోరుకుంటోంది. బాబుకు లోకేష్ అందుకు వచ్చిన వారసుడిగా ఉన్నారు. దాంతో పాటు వ్యూహరచనలో బాబు దిట్ట. ఆయన వద్దకు ఇలాంటి ప్రతిపాదనలు ఏవి వచ్చినా సున్నితంగానే పక్కన పెడతారు అని అంటున్నారు.అయితే ఏపీ బీహార్ ఇలా రెండు కీలక రాష్ట్రాలు ఇద్దరి కీలక మిత్రుల విషయంలో మాత్రం బీజేపీ తనదైన వ్యూహాలతోనే ముందుకు సాగుతుంది అని అంటున్నారు. దానికి ఉప రాష్ట్రపతి పదవి అందులో పరిశీలిస్తున్న పేర్లను చూస్తే అర్థం అవుతోంది అని అంటున్నారు. బాబు వయసు ఏడున్నర పదులు. వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఎనభై ఏళ్ళకు చేరువ అవుతారు. దాంతో బాబు రాజకీయాల నుంచి తప్పుకుంటే తాము ముందుకు రావలన్నది ఆలోచన కూడా కావచ్చు.కానీ నితీష్ చంద్రబాబుల విషయంలో బీజేపీ వ్యూహాలు ఎంతమేరకు నెరవేరుతాయన్నది ఎవరూ చెప్పలేరు. దాంతో బీజేపీ పొత్తులు ఎత్తులు మిత్రులు ఇలా వీటి విషయంలో కూడా చర్చ లోతుగానే సాగుతోంది రాజకీయాల్లో అల్టిమేట్ అధికారమే. బీజేపీ దానికి మినహాయింపు కాదు. మరి ఏపీలో బీహార్ లో కమల వికాసం జరగాలంటే ఏమి చేయాలన్నది అందరి కంటే ఆర్ ఎస్ ఎస్ బీజేపీలకే ఎక్కువగా తెలుసు అని అంటారంతా. బీజేపీతో చెలిమిలో ఉన్న బాబు నితీష్ లు సైతం రాజకీయంగా ఉద్దండులే కాబట్టి ఈ ఎన్డీయే మిత్రుల రాజకీయాలు వ్యూహాలు భవిష్యత్తులో కూడా ఆసక్తికరంగానే ఉంటాయని చెప్పకతప్పదు.

### శివభక్తులపైకి దూసుకెళ్లిన కారు

భోపాల్, గ్వాలియర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగ్రా-ముంబై నేషనల్ హైవేపై శివపురి లింక్ రోడ్డులో కారు అతివేగంతో కన్వరియాల పైకి దూసుకెళ్లడంతో నలుగురు భక్తులు చనిపోయారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. భదావనంలోని ఒక శివాలయం నుంచి గంగాజలం సేకరించి సిమారియా గ్రామానికి తిరిగి వస్తున్న కన్వరియాల బృందాన్ని అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టి బోల్తాపడింది. డ్రైవర్ నియంత్రణ కోల్పోయి టైరు పేలడం వల్ల ఈ ఘటన ప్రమాదానికి దారితీసింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కన్వరియాలు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

# కూటమి సర్కారు ప్రయత్నాలు ఫలిస్తున్నట్లే...




అమరావతి,ఐటీ అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయనే టాక్ వినిపిస్తోంది. విశాఖ కేంద్రంగా అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సిద్ధమవడం గేమ్ ఛేంజర్ గా చెబుతున్నారు. గూగుల్ నిర్ణయంతో అమెరికా వెలుపల ఆ సంస్థ రెండో అతిపెద్ద కార్యాలయానికి విశాఖ కేంద్రం కానుందని అంటున్నారు. విశాఖలో ఐటీ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే నామమాత్రపు ధరకే భూములు కేటాయిస్తామని గతంలోనే ప్రభుత్వం ప్రకటించింది. దీంతో గత ఏడాది డిసెంబరులో ప్రభుత్వంతో గూగుల్ ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత, ఐటీ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో అప్పట్లో గూగుల్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు.ఏడు నెలల క్రితం ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభించిందని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మధురవాడ ఐటీ సెజ్ ప్రాంతంలో దాదాపు 500 ఎకరాలు గూగుల్ సంస్థకు కేటాయించారు. ఇందులో సుమారు 80 ఎకరాల్లో డేటా సెంటర్ ఏర్పాటు కానుందని అంటున్నారు. గూగుల్ కు ప్రపంచ వ్యాప్తంగా కార్యాలయాలు ఉండగా, విశాఖలో స్థాపించనున్న డేటా సెంటర్ అమెరికాలోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయం తర్వాత అతిపెద్దదిగా చెబుతున్నారు.వేలాది ఉద్యోగాలతోపాటు ఏపీలో ఐటీ వృద్ధికి గూగుల్ కార్యాలయం ఏర్పాటు గేమ్ ఛేంజర్ గా ఉపయోగపడనుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ కూడా ఏపీలో క్వాంటం కంప్యూటింగ్ ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టేందుకు రెడీ అయింది. దీంతో ప్రభుత్వం ఊహిస్తున్నట్లు మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. గూగుల్ ఒప్పందం విశాఖలో కార్యాలయం ఏర్పాటుకు కాగ్నిజెంట్ కూడా ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇక మన దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ కూడా విశాఖ కేంద్రంగా సర్వీస్ సెంటర్ ఏర్పాటుకు ఓకే చెప్పింది. దీంతో గతంలో హైదరాబాద్ ను ప్రమోట్ చేసినట్లే విశాఖ కూడా ఐటీకి కేరాఫ్ అడ్రస్ గా మారనుందని చెబుతున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com